


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 103 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 15 అక్టోబర్ 2024 | వెల : 4/-




## కేంద్ర మంత్రికి 'జడ్' కేటగిరి భద్రత

- కేంద్ర ఫుడ్ ప్రోసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు భద్రతను పెంచిన కేంద్రం
- సీఆర్‌పీఎఫ్ బలగాలతో 'జడ్' కేటగిరి భద్రత
- సెంట్రల్ పారామిలటరీ బలగాలకు చెందిన చిన్న టీమ్ ఆయన భద్రతను చూసుకునేది

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

- కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.1,377 కోట్లు మంజూరు
- తొలి దశలో రూ.400 కోట్లు విడుదల
- 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్న సర్కార్
- అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడి




హైదరాబాద్

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి రూ. 1,377 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్నారు. తొలి దశలో రూ.400 కోట్లు విడుదల చేయనున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రూ.1,300 కోట్ల నిధులు విడుదల - మిగతా3లో



## కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

- అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపింది
- పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీక
- కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు
- మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించింది
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

- డారన్ ఏస్‌మొగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్‌సన్‌ను వరించిన నోబెల్
- సంస్థల ఏర్పాటు, దేశాల మధ్య సంపదలో అసమానతలపై అధ్యయనం
- ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం నోబెల్ బహుమతి అందజేత

# డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

- క్యాట్‌ను ఆశ్రయించిన నలుగురు అధికారులు
- ఇప్పుడు పనిచేస్తున్న చోటే పనిచేస్తామంటున్న నలుగురు అధికారులు
- తెలంగాణ నుంచి ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్
- ఏపీలోనే కొనసాగేలా చూడాలని క్యాట్‌ను ఆశ్రయించిన సృజన
- తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్..




హైదరాబాద్

తనను తెలంగాణలోనే కొనసాగించాలని, డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ ఆమ్రపాలితో పాటు మరో ముగ్గురు అధికారులు కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో పనిచేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు - మిగతా3లో

# మూసీ పోరాటంపై డైలమాలో బీఆర్ఎస్?

"మనం చేస్తున్న ఆందోళన పేదల కోసమేనా.? మూసీ అంశంలో మనం చేస్తున్న పోరాటం కరెక్టేనా.? లేదంటే ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఓ ఆందోళన చేయాలి కాబట్టి రోడ్డెక్కుతున్నామా.? మూసీ ప్రక్షాళనపై చేస్తున్న పోరాటంతో మైలేజ్ వస్తుందా..లేక మూసీ మురికి అంటుకుంటుందా.. బీఆర్ఎస్ ఆ టాపిక్‌ను ఎవరూ చేయలేనంత హైలెట్ చేస్తున్నాం. ఇంతకీ అక్కడ బాధితులు ఎవరు.? బడాబాబులు ఎవరు.? మనం చేస్తున్న ఆందోళన పేదల కోసమేనా.? మూసీ కంపు తీస్తామని సర్కార్..ముంపు బాధితుల పరిస్థితి ఏంటని బీఆర్ఎస్.. పెద్దఎత్తున డైలాగ్ వార్ నడుస్తోంది.




హైదరాబాద్

తెల్లారితే ఆందోళన చేస్తున్నామ్. వాళ్ల గొంతై వినిపిస్తున్నామ్. ఆ టాపిక్‌ను ఎవరూ చేయలేనంత హైలెట్ చేస్తున్నాం. ఇంతకీ అక్కడ బాధితులు ఎవరు.? బడాబాబులు ఎవరు.? మనం చేస్తున్న ఆందోళన పేదల కోసమేనా.? మూసీ అంశంలో మనం చేస్తున్న పోరాటం కరెక్టేనా.? లేదంటే ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఓ ఆందోళన చేయాలి కాబట్టి రోడ్డెక్కుతున్నామా.? మూసీ ప్రక్షాళనపై చేస్తున్న పోరాటంతో మైలేజ్ వస్తుందా..లేక మూసీ మురికి అంటుకుంటుందా..బీఆర్ఎస్ పార్టీని ఇవే ప్రశ్నలు వెంటాడుతున్నాయట. అసలు ఆందోళనలు అవసరమా అన్న డైలమాలో పడిందట కారు పార్టీ. మూసీ కంపు తీస్తామని సర్కార్..ముంపు బాధితుల పరిస్థితి ఏంటని బీఆర్ఎస్..పెద్దఎత్తున డైలాగ్ వార్ నడుస్తోంది. మూసీ ప్రక్షాళన పేరుతో ఆక్రమణలను తొలగిస్తుండటం దుమారం లేపుతోంది. ఈ అంశంపై బీఆర్ఎస్ మూసీ నిర్వాసితుల పక్షాన నిలుస్తుంది. తెలంగాణ భవన్‌లో నిర్వాసితులతో సమావేశాలు నిర్వహిస్తూనే.. - మిగతా3లో



## ప్రైవేట్ ఉద్యోగాల్లో వారికి ఉద్యోగాలు

- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయి
- ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయి
- శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదు
- పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుంది

హైదరాబాద్

సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆవిష్కరించారు ఈ సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వికలాంగుల సహకార - మిగతా3లో

# సిద్ధిఖీ హత్య వెనుక

**ముంబై :** ముంబైలోని బాంద్రా ప్రాంతంలో సిద్ధిఖీ తన కుమారుడి కార్యాలయం ఎదుట నవరాత్రుల సందర్భంగా టపాసులు కాల్చుతున్నారు. ఆయనకు సమీపంలోనే భద్రత సిబ్బంది ఉన్నారు. ఆయన టపాసులు కాల్చుతుండగా.. వారు ఆ దృశ్యాలను చూస్తూ ఆనందిస్తున్నారు. అందరూ కేరింతలు కొడుతుండగా.. ముగ్గురు వ్యక్తులు అత్యంత వేగంగా ద్విచక్ర వాహనాలపై వచ్చారు. సినిమాల్లో మాదిరిగానే అత్యంత సమీపం నుంచి తుపాకుల ద్వారా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సిద్ధిఖీ తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఒంట్లో నుంచి రక్తస్రావం తీవ్రంగా జరిగింది. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే లీలావతి ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతున్న ఆయన.. ఆరోగ్యం విషమించి కన్నుమూశారు. అయితే ఈ ఘటనలో హర్యానా రాష్ట్రానికి చెందిన కర్నైల్ సింగ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారిస్తున్నారు. అయితే తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కు చెందిన వారమని ఆ నిందితులు ప్రకటించారు. అయితే మూడో నిందితుడు శివకుమార్ ను




పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో ఇంకో వ్యక్తి కూడా ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.సిద్ధిఖీ ని హత్య చేయడానికి నిందితులు కొద్ది నెలలుగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఎప్పటికప్పుడు ఈ విషయాన్ని సంబంధించి చర్చలు జరుపుతూ.. సిద్ధిఖీ నివాసం, కార్యాలయంపై తీవ్రంగా నిఘా పెట్టారని పోలీసులు చెబుతున్నారు. ఈ క్రమంలో సిద్ధిఖీని హత్య చేసేందుకు నిందితులకు లారెన్స్ గ్యాంగ్ 50 వేల చొప్పున ముందస్తుగా చెల్లించిందని.. పార్సిల్ విధానంలో మారణాయుధాలను సరఫరా చేసిందని తెలుస్తోంది. ఇక ఇదే ఏడాది ఏప్రిల్ నెలలో లారెన్స్ గ్యాంగ్ బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ఇంటివద్ద కాల్పులు జరిపింది. సల్మాన్ ఖాన్ నివాసం ఉండే గెలాక్సీ అపార్ట్మెంట్ వద్ద కాల్పులు జరపడంతో కలకలం నెలకొంది. ఆ ఘటన నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే సల్మాన్ ఖాన్ ఇంటికి వెళ్లారు. ఆయనను పరామర్శించారు. ఈ ఘటన వెనుక ఎంతటి వారు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని సల్మాన్ ఖాన్ కు హామీ ఇచ్చారు. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే లారెన్స్ గ్యాంగ్ రెచ్చిపోయింది. సల్మాన్ ఖాన్ కు అత్యంత సన్నిహితుడైన సిద్ధిఖీని హతమార్చింది. ఇక ఈ ఘటన నేపథ్యంలో సల్మాన్ ఖాన్ ఇంటివద్ద.. ఆయన వ్యవసాయ క్షేత్రం వద్ద మహారాష్ట్ర ప్రభుత్వం బందోబస్తు ఏర్పాటు చేసింది. సిద్ధిఖీ మరణ వార్త వినగానే సల్మాన్ ఖాన్ బిగ్ బాస్ షూట్ నుంచి అర్ధాంతరంగా బయటికి వచ్చారు.. సిద్ధిఖీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా, సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పులు జరిపిన తర్వాత లారెన్స్ గ్యాంగ్ లో ముఖ్యుడు అన్మోల్ కీలక ప్రకటన చేశాడు.. ఇది ట్రైలర్ మాత్రమేనని.. అసలు సినిమా ముందు ఉందని సామాజిక మాధ్యమాలలో వ్యాఖ్యానించాడు.

# ఇంకా సాగుతున్న ఆర్జీ కార్ ఆస్పత్రి వ్యవహారం

**కోల్ కత్తా :** ఆర్ జి కర్ ఆస్పత్రిలో జరిగిన దారుణానికి సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని జూనియర్ వైద్యులు ఇప్పటికే నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష కు సంబంధించిన వార్తలు దేశవ్యాప్తంగా మీడియాలో ప్రముఖంగా ప్రసారమవుతున్నాయి. దీంతో సోషల్ మీడియా నుంచి మొదలుపెడితే మీడియా వరకు ఈ విషయం చర్చల్లో ఉంటున్నది. ఫలితంగా ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తుంది. ఈ క్రమంలో ఆర్జీ ఆస్పత్రి తో సహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన దాదాపు 200 మందికి పైగా సీనియర్ వైద్యులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ముకుమ్మడిగా రాజీనామాలు చేశారు. మరో 77 మంది వైద్యులు రాజీనామాలు చేసేందుకు సిద్ధమయ్యారు. కోల్ కతా లోని కళ్యాణి జేఎన్ఎం ఆసుపత్రికి చెందిన 77 మంది వైద్యులు వెస్ట్ బెంగాల్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు ఈ మెయిల్ పంపించారు. అందులో రాజీనామా విషయాన్ని ప్రకటించారు. అక్టోబర్ 14 వరకు గడువు ఇస్తున్నామని.. ఈలోగా తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుంటే విధులకు రాబోమని హెచ్చరించారు.." జూనియర్ వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి ఆరోగ్యం క్షీణిస్తోంది. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని" ఆ వైద్యులు రిజిస్ట్రార్‌కు పంపిన మెయిల్ లో ఈ విషయాన్ని వెల్లడించారు. " మేము పనిచేస్తున్న చోట మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో పని చేయలేకపోతున్నాం. దాని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. జూనియర్ వైద్యుల డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపించడం లేదు. హత్యాచారానికి గురైన వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలి. ఆరోగ్య కార్యదర్శి ఎన్. ఎస్ నిగం ను విధుల నుంచి తొలగించాలి. పని చేసే చోట భద్రత చర్యలు తీసుకోవాలి. ఈ డిమాండ్లను అక్టోబర్ 14లోగా పరిష్కరించాలి.. లేని పక్షంలో అధికారికంగా మేము మొక్కుమటిగా రాజీనామాలు చేస్తామని" వైద్యులు పేర్కొన్నారు. అయితే ముక్కుమ్మడిగా రాజీనామాలు చేయగా.. వాటిని పలువురు వైద్యులకు బెంగాల్ ప్రభుత్వం శనివారం తిరిగి పంపింది. సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా వైద్యులు వ్యక్తిగతంగా రాజీనామా చేయాలని ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఆ రాజీనామాల విషయంలో వైద్యులు కాస్త వెనక్కి తగ్గినట్టు ప్రచారం జరుగుతోంది.ఆ వైద్యురాలి హత్యాచార ఘటన లో మమతా బెనర్జీ వ్యవహరించిన తీరు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. హైకోర్టు, సుప్రీంకోర్టు ఈ కేసులో ఇన్వాల్వ్ కావడంతో.. మమత బెనర్జీకి ఊపిరి తీసుకునే సమయం కూడా లేకుండా పోతుంది. ఇటీవల వైద్యులతో పలు దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ అంతగా ప్రయోజనం లేకుండానే ముగిసాయి. ఇక ఇటీవల వైద్యులతో మమత చర్చలు జరిపారు. వాటిని లైవ్ రికార్డ్ చేయడానికి ఒప్పుకున్నారు. వైద్యుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు ప్రభుత్వం నుంచి పరిష్కారానికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో.. పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చిం ది. దీంతోపాటు జూనియర్ వైద్యులు నిరసనకు దిగారు. వారికి సీనియర్ వైద్యులు సంఘీభావం చెబుతున్నారు. ఫలితంగా మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఎటూ పాలు పోవడం లేదు.

# ఢిల్లీలో రద్దీ ట్యాక్స్...

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా దేశ రాజధాని దిల్లీలో ప్రజలు చాలా కాలంగా రద్దీ రోడ్లతో ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా ఇప్పటివరకు పెద్దగా పరిష్కారం దక్కలేదు. ఈ నేపథ్యంలో దిల్లీ ప్రభుత్వం 'ట్యాక్స్' ఆలోచనతో ముందుకొచ్చింది. ఈ 'దిల్లీ కంజెషన్ ట్యాక్స్' ప్రకారం.. రద్దీ సమయంలో, ఎంపిక చేసిన రోడ్డు మీద మీరు ప్రయాణిస్తే అదనంగా– కొత్త ట్యాక్స్ కట్టాల్సి వస్తుంది! ఇలా చేస్తే, ట్రాఫిక్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రద్దీ సమయాల్లో నిర్దేశిత రహదారులను ఉపయోగించినందుకు డ్రైవర్లకు ఛార్జీలు వసూలు చేసే వ్యూహాన్ని రూపొందిస్తున్నామని రవాణా శాఖ ప్రత్యేక కమిషనర్ షహజాద్ ఆలం తెలిపారు.రవాణా నిర్వహణకు కొత్త నిధుల కేటాయింపు జరుగుతోంది. మేము పనిచేస్తున్నదాన్ని 'రద్దీ ధర(కంజెషన్ ప్రైజింగ్)' అని పిలుస్తున్నాము," అని ఆలం చెప్పారు.ఇందుకోసం ప్రయోగాత్మకంగా దిల్లీ సరిహద్దుల్లోని 13 కీలక ప్రాంతాలను గుర్తించి పైలట్ ప్రాజెక్ట్ని చేపట్టారు.దిల్లీలో సదరు "రద్దీ పన్ను" ప్రతిపాదన కొత్త విషయం కాదు. 2018లో అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్ తొలిసారి ఈ ప్రతిపాదన చేశారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ అధికంగా ఉండే రోడ్లపైకి ప్రవేశించే వాహనాలకు ఛార్జ్ వసూలు చేయాలని ఆయన ప్రతిపాదించారు.ట్రాఫిక్ని సులభతరం చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం ఈ ప్రయోగం ముఖ్య లక్ష్యం. నాడు.. ప్రభుత్వం నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు, ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు ప్రజల అభిప్రాయాన్ని కోరుతామని బైజల్ పేర్కొన్నారు. ఐటీఓ కూడలి, మెహ్రౌలి-గుర్గావ్ రోడ్డు సహా 21 హై ట్రాఫిక్ ప్రాంతాలను పన్నుకు అవకాశం ఉన్న ప్రాంతాలుగా ఆ సమయంలో దిల్లీ ప్రభుత్వం గుర్తించింది.2017లో పార్లమెంటరీ కమిటీ కూడా రాజధానిలో రద్దీగా ఉండే




ప్రాంతాలపై టోల్ విధించాలని సిఫార్సు చేసింది.బెంగళూరులో జనసాంద్రత ఎక్కువగా ఉండే రోడ్లపై ట్రాఫిక్ని తగ్గించడానికి 'రద్దీ పన్ను' విధించాలని అధికారులకు ఇటీవలే ఒక నివేదిక సూచించింది.కర్ణాటక దశాబ్దం – 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి రోడ్ మ్యాప్ అనే శీర్షికతో కర్ణాటక ప్రణాళికా విభాగం, పరిశ్రమ బృందం ఇచ్చిన నివేదిక, రద్దీ సమయాల్లో నగరంలోకి ప్రవేశించే మినహాయింపు లేని వాహనాల నుంచి పన్ను వసూలు చేయడానికి ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థను ఆ నివేదిక ఉపయోగించాలని సూచించింది.ప్రజారవాణాను మెరుగుపరచడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, జీవన నాణ్యతను పెంచడానికి ఈ ఆదాయాన్ని ఉపయోగించవచ్చని తెలిపింది. సింగపూర్, లండన్, స్టాక్హోమ్ వంటి నగరాలు ట్రాఫిక్ని నిర్వహించడానికి, రద్దీని తగ్గించడానికి ఇలాంటి పన్నులను విజయవంతంగా అమలు చేశాయి.మరి ఈ కంజెషన్ ట్యాక్స్ మీద మీ ఒపీనియన్ ఏంటి? ఇది అమల్లోకి వస్తే ప్రజలపై మరింత భారం పడినట్టు అవుతుందా? లేక నిజంగానే ట్రాఫిక్ కంట్రోల్ అవుతుందా?

## దుర్గా మాతా విగ్రహం నిమజ్జనం సందర్భంగా ఘర్షణ.. కాల్పుల్లో ఒకరు మృతి, చెలరేగిన హింస

లక్నో: దుర్గా మాతా విగ్రహం నిమజ్జనం సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్ల దాడులు, కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించగా పలువురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆందోళనకారులు చెలరేగిపోయి హింసకు పాల్పడ్డారు. ఒక హాస్పిటల్, పలు షాపులను ధ్వంసం చేశారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. (%ధీుఫ్త్రతీుఅఎవ్ట్ర జఅశీశ్రీవఅఎవ%) దీంతో పోలీసులు టియర్ గ్యాస్‌షెల్స్ ప్రయోగించి పరిస్థితిని అదుపుచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం దుర్గా మాతా విగ్రహం నిమజ్జనం సందర్భంగా మహసీ ప్రాంతం మీదుగా ఊరేగింపు సాగింది. పెద్దగా మ్యూజిక్ ప్లే చేయడంపై ఒక వర్గం వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వాగ్వాదం జరుగడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఊరేగింపులో పాల్గొన్న వారిపై రాళ్లు రువ్వడంతో పాటు కాల్పులు జరిపారు. 22 ఏళ్ల హిందూ యువకుడు మరణించగా పలువురు గాయపడ్డారు. కాగా, ఆందోళనకు దిగిన వ్యక్తులు విధ్వంసానికి పాల్పడ్డారు. పలు షాపులు, ఒక హాస్పిటల్‌ను ధ్వంసం చేశారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. దీంతో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ అల్లర్ల నేపథ్యంలో దుర్గా మాత విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం నిలిచిపోయింది. మరోవైపు ఈ ఘర్షణలకు సంబంధించి 30 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాల్పులు జరిపి వ్యక్తిని సల్మాన్‌గా గుర్తించి అరెస్టు చేశారు.

## లారెన్స్ గ్యాంగ్ హిట్‌లిస్టులో కమెడియన్ మునావర్ ఫరూఖీ



హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హాస్యనటుడు మునావర్ ఫరూఖీని కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తమ హిట్‌లిస్టులో చేర్చుకున్నట్లు తేలింది. మునావర్ ఫరూఖీని అంతమొందించేందుకు సెప్టెంబర్‌లోనే బిష్ణోయ్ గ్యాంగ్ ప్లాన్ చేసిందని, కానీ త్రుటిలో అతడు తప్పించుకున్నాడని తాజా విచారణలో వెల్లడైంది. మునావర్ ఫరూఖీని మట్టుబెట్టి లారెన్స్ బిష్ణోయ్ తనకు తానుగా 'హిందూ అండర్ వరల్డ్ డాన్'గా ముద్ర వేయించుకోవాలని అనుకున్నట్లు తెలిసింది. గత సెప్టెంబర్‌లో మునావర్ ఫరూఖీ ముంబై నుంచి విమానంలో ఢిల్లీలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తుండగా.. అదే విమానంలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు అనుచరులు ఫరూఖీని అనుసరించారు. ఢిల్లీలో ఫరూఖీ బసచేసే హోటల్‌లోనే గదులు కూడా బుక్ చేసుకున్నారు. అయితే మునావర్‌పై దాడి గురించి ముందే ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి పోలీసులకు నివేదిక అందడంతో.. అతడిని అప్పటికప్పుడు ముంబైకి తరలించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. అప్పుడు తప్పించుకున్నా మునావర్ ఫరూఖీ ఇప్పటికీ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్టులో ఉన్నట్లుగా పోలీసుల తాజా దర్యాప్తులో తేలింది. అదునుచూసి మునావర్‌ను చంపేందుకు గ్యాంగ్ ప్రణాళిక రచించినట్లుగా ముంబై పోలీసులు గుర్తించారు. దాంతో ఫరూఖీకి పోలీసులు భద్రతను కొనసాగిస్తున్నారు. ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య తర్వాత ముంబై తీవ్ర కలకలానికి గురైంది. ఈ హత్యకు సంబంధించి ఇప్పటికే పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు. ఇక పోలీసుల విచారణలో విస్తుగొల్పే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బిష్ణోయ్ గ్యాంగ్ లిస్టులో సిద్ధిఖీ కుమారుడు, ప్రస్తుత ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీ కూడా ఉన్నట్లు తేలింది. హిట్‌లిస్టులో ఉన్న మరికొందరి పేర్లు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ అండర్ వరల్డ్ డాన్ కావాలనే కోరికతోనే బాబా సిద్ధిఖీని చంపినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

## ముంబై వెళ్లేవారికి గుడ్‌న్యూస్.. కార్లు, ఎస్‌యూవీలకు టోల్ ఛార్జీ లేదు




అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముంబై వాసులకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గుడ్‌న్యూస్ చెప్పారు. ముంబైలోకి ప్రవేశించే లైట్ మోటార్ వెహికల్స్‌కు టోల్‌ను మినహాయిస్తూ మహారాష్ట్ర సర్కారు నిర్ణయం తీసుకుంది. ఈ రోజు (అక్టోబర్ 14) అర్ధరాత్రి నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతోంది. ఈ చట్టం ప్రకారం ముంబైలోకి ప్రవేశించే కార్లు ఎస్‌యూవీలకు మాత్రమే ఈ టోల్ మినహాయింపు లభిస్తుంది. బస్సులు, లారీలు, ట్రక్కులు వంటి హెవీ వెహికల్స్‌కు మాత్రం ఎలాంటి మినహాయింపూ ఉండదు. ఈ నిర్ణయం ముంబై వాసులకు పెద్ద ఉపశమనం కలిగించబోతోంది ముంబై మహానగరానికి అన్ని వైపులా కలిపి మొత్తం ఐదు టోల్ గేట్స్ ఉన్నాయి. వీటి ద్వారా సిటీలోకి ఎంటర్ అయ్యే కార్లు, ఎస్‌యూవీ వాహనదారులు ఇకపై టోల్ ఫీజ్ కట్టనక్కర్లేదు. ఈ రోజు అర్ధరాత్రి 12 గంటల నుంచి ఈ నిర్ణయం అమలు కాబోతోంది. ముంబై నగరానికి వెళ్లే చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఈ నిర్ణయం చాలా ఉపయోగపడనుంది. దీంతో వారంతా సీఎం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. ఇప్పటికే జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో విపక్షాలు పై చేయి సాధించడంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని షిండే వర్గం కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలో ప్రజల్ని ఆకట్టుకునేందుకు మహాయుతి కూటమి రకరకాల ప్లాన్లు వేస్తోంది. కాగా, నవంబర్ 26వ తేదీతో మహారాష్ట్ర ప్రస్తుత ప్రభుత్వానికి ఐదేళ్ల పదవీకాలం పూర్తి కాబోతోంది. మహారాష్ట్రలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ సిద్ధమవుతున్నట్టు సమాచారం.

## హర్యానా ఎన్నికల్లో ఓటమికి నైతిక బాధ్యత.. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాజీనామా



**చండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిన సంగతి తెలిసిందే. దీంతో పార్టీ పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తున్నట్లు కాంగ్రెస్ హర్యానా ఇన్‌చార్జ్ దీపక్ బబారియా తెలిపారు. ఈ నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేసినట్లు సోమవారం ఆయన ప్రకటించారు. 'హర్యానా ఫలితాలు వెలువడిన మరుసటి రోజే రాజీనామా లేఖను పార్టీ హైకమాండ్‌కు పంపించా. అధిష్టానం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. నేను ఏ పదవిపై అత్యాశతో లేను. హర్యానా ఎన్నికల ఫలితాలు ఊహించలేనివి. సుమారు 15 స్థానాల్లో బీజేపీ సూచనల మేరకు ఈవీఎంల దుర్వినియోగం జరిగింది' అని మీడియాతో అన్నారు. కాగా, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే అక్టోబర్ 8న వెలువడిన ఫలితాల్లో బీజేపీ ఊహించని విజయం సాధించింది. 90 స్థానాలకు గాను 48 స్థానాలను ఆ పార్టీ గెలుచుకుంది. ప్రభుత్వం ఏర్పాటుకు మెజారిటీ మార్క్ 46. అయితే కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమైంది. మరోవైపు 1966లో హర్యానా ఆవిర్భవించినప్పటి నుంచి ఏ పార్టీ కూడా వరుసగా మూడోసారి విజయం సాధించలేదు. అయితే వరుసగా మూడోసారి గెలిచిన బీజేపీ ఈ చరిత్రను తిరగరాసింది. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది.

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి




ఆర్థిక శాస్త్రంలో ముగ్గురిని నోబెల్ బహుమతి వరించింది. డారన్ ఏస్‌మొగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్‌సన్‌కు 2024 సంవత్సరానికి గాను నోబెల్ బహుమతిని ప్రకటించారు. సంస్థల ఏర్పాటు, దేశాల మధ్య సంపదలో అసమానతలపై నిర్వహించిన అధ్యయనానికి గానూ వీరికి నోబెల్ దక్కింది. ఈ నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. ఈ అవార్డును ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం అందజేస్తున్నారు.

# మూసీ పోరాటంపై డైలమాలో బీఆర్ఎస్?

-మొదటిపేజీ తరువాయి

మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. ఇప్పటికిప్పుడు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి మూసీ ప్రక్షాళన చేస్తారని..ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్నారు. అంతేకాదు మూసీ నిర్వాసితులను ఉన్నఫలంగా పంపిచేస్తే వాళ్లు ఎక్కడికి వెళ్తారని, వారికి తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ భరోసా ఇస్తోంది.నిర్వాసితుల ఇళ్లపై బుల్డోజర్ వాలితే ఊరుకోమని.. ఏ రాత్రి ఫోన్ చేసినా వస్తామని చెబుతూ భరోసా ఇస్తున్నారు. అయితే మూసీ ప్రక్షాళనపై పోరాటం కరక్టేనా అన్న డైలమాలో పడిందట బీఆర్ఎస్. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ఏదో ఒక ఆందోళ చేయాలన్న దాంట్లో మూసీపై పోరాటం చేస్తున్నామా అని బీఆర్ఎస్ నేతలు ఆలోచిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. మూసీ ప్రక్షాళనలో భాగంగా దాదాపు 16వేల ఆక్రమణలు తొలగిస్తున్నా.. అందులో మెజార్టీ జనం పేద వర్గాల వారే. వారందరికీ డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని రేవంత్ సర్కార్ చెబుతోంది.ఇదే అంశం బీఆర్ఎస్ నేతలను సందిగ్ధంలో పడేసిందట. మూసీ ఆక్రమణదారుల్లో వేలాది మందికి మంచే జరుగుతుండగా తక్కువ మందికి మాత్రమే నష్టం జరుగుతోందన్న విషయాన్ని ఆలస్యంగా గ్రహించారట. మెజార్టీ పేదలకు మంచి జరిగే కార్యక్రమాన్ని అడ్డుకుని, వందల మంది కోసం ఆందోళన, పోరాటం చేస్తే రాజకీయంగా మైలేజ్ వస్తుందా రాదా అన్న డైలమాలో పడ్డారట బీఆర్ఎస్ నేతలు. అందుకే మూసీ ప్రక్షాళనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని ప్రకటించిన కేటీఆర్..పునరాలోచనలో పడ్డారన్న టాక్ వినిపిస్తోంది.మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు సిద్ధం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడే ప్లాన్ చేసి అధికారిక ఉత్తర్వులు కూడా ఇచ్చారని కాంగ్రెస్ పెద్దలు ఆధారాలతో సహా వివరిస్తున్నారు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తే మంచి పని, అదే మేము చేస్తే తప్పవుతుందా అని సీఎం రేవంత్ సహా మంత్రులు ఎదురుదాడికి దిగడంతో బీఆర్ఎస్ నేతలు డైలమాలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో కాస్త సర్దుకున్న బీఆర్ఎస్ నేతలు..తాము కేవలం 17వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణకు ప్లాన్ చేస్తే..ఇప్పుడు ఏకంగా లక్ష కోట్లపైగా ఎందుకు ఖర్చు చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు.మూసీ ప్రక్షాళన వెనక ఏదో అవినీతి దాగి ఉందని ఆరోపిస్తున్నారు గులాబీ లీడర్లు. అయితే మూసీపై ఎంత పోరాటం చేసినా, ఎన్ని నిరసనలు చేపట్టినా తమకు అంత మైలేజీ రావడం లేదన్న చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో మొదలైందని తెలుస్తోంది. ఇంతకీ మూసీపై మనం చేస్తున్న పోరాటం సరైనదేనా అన్న సందేహం కూడా వ్యక్తం అవుతోందట. మనం అధికారంలో ఉన్నప్పుడు చేయాలనుకున్న పనిని ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ చేస్తోందని..మూసీ బాధితుల కోసం ఆందోళన చేస్తున్నా అది పెద్దగా ప్రజల్లోకి వెళ్లడం లేదన్న థాట్‌లో పడిపోయారట గులాబీ నేతలు.

# అంతా ఆయన వల్లే...

**హైదరాబాద్, :** ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కాటా ఆమ్రపాలి, వాణి ప్రసాద్, ప్రశాంతి, రోనాల్డ్ రాస్, ఐపీఎస్ అధికారులు అంజనికుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి ఆంధ్రప్రదేశ్ కేడర్ అధికారులుగా కొనసాగుతున్నారు. వీరు వెంటనే రిలీవ్ కావాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఇక తెలంగాణ కేడర్ కు చెందిన ఐఏఎస్ అధికారులు శ్రీజన, హరి కిరణ్, శివశంకర్ ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్నారు. అయితే వీరంతా తమ క్యాడర్ మార్చాలని గతంలో కేంద్రంలోని అంతర్గత వ్యవహారాల శాఖకు దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉంది. అయితే దీనిపై వెంటనే తుది నిర్ణయం తీసుకోవాలని ఇటీవల తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది.. ఈ క్రమంలో దీపక్ కండేకర్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. రెండు రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ ఏడాది జూలైలో ఢిల్లీ వెళ్లారు. తాము క్యాడర్ మార్పు కోరుకుంటున్న నేపథ్యంలో? కమిషన్ ఎదుట తమ వాదనలు వినిపించారు. వారు చేసిన ప్రతిపాదనలను కమిషన్ తిరస్కరించిందని తెలుస్తోంది. అందువల్లే తాము లేఖలు పంపించామని కేంద్రం వెల్లడించింది. రిలీవ్ కావలసిన అధికారులు ఈనెల 16 లోగా.. వారికి బదిలీ జరిగిన రాష్ట్రాలలో రిపోర్ట్ చేయాలి. కొంతమంది ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు తెలంగాణలో పనిచేస్తుండగా.. వారు ఆంధ్రప్రదేశ్ వెళ్ళడానికి ఆసక్తి చూపించడం లేదు. వారు తమకు ఉన్న రాజకీయ పలుకుబడితో తెలంగాణ రాష్ట్రంలోనే పనిచేయడానికి మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోందిరాష్ట్ర విభజన సమయంలో ఆల్ ఇండియా స్టేట్ సర్వీస్ అధికారులకు కేంద్రం పక్క రాష్ట్రంలో పనిచేయాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే వారంతా కూడా తెలంగాణలో పనిచేస్తున్నారు. కొంతమంది తెలంగాణ కేడర్ అధికారులు ఆంధ్రలో పనిచేస్తున్నారు. అయితే వీరంతా




కూడా 16 లోపు సొంత కేడర్ రాష్ట్రంలో చేరిపోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రకారం ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, ప్రశాంతి, వాణి ప్రసాద్, వాకాటి కరుణ, ఐపీఎస్ కు అంజని కుమార్, అభిలాష ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి పనిచేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో తెలంగాణకు కేటాయించినప్పటికీ కొంతమంది అధికారులు ఆంధ్రప్రదేశ్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందులో 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన సృజన విజయవాడ కలెక్టర్ గా పనిచేస్తున్నారు. 2013 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన శివశంకర్ కడప కలెక్టర్ గా పని చేస్తున్నారు. 2009 హరి కిరణ్ ఏపీ ప్రజారోగ్య శాఖ సంచాలకుడిగా పనిచేస్తున్నారు.. 2010 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆమ్రపాలి కాట గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్నారు. 1995 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన వాణి ప్రసాద్ అటవీశాఖ సెక్రటరీగా పనిచేస్తున్నారు. 2004 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన వాకాటి కరుణ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో సెక్రటరీగా పనిచేస్తున్నారు. అయితే తెలంగాణ కేడర్ కు తమన కేటాయించాలని ఏపీకేడర్ ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు రావత్, అనంతరామ్ ను విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించింది. దసరా అనంతరం ఆలిండియా సర్వీస్ అధికారులను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేస్తుందని సమాచారం.

# కొండా రాజీనామా లేనట్టే...

**వరంగల్ :** తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖ ఓ చిన్న సునామినే సృష్టించారు. ఓ సోషల్ మీడియా పోస్టు ద్వారా రేగిన దుమారం కొండా సురేఖ కేటీఆర్‌పై చేసే ఆరోపణల క్రమంలో నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేయడంతో అసలు వివాదం ప్రారంభమయింది. రాజకీయాలతో సంబంధం లేని సినీ కుటుంబాన్ని టార్గెట్ చేయడంపై ఇండస్ట్రీ ఘాటుగా స్పందించింది. అయితే తర్వాత కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. కానీ వివాదం మాత్రం కొనసాగుతోంది. కొండా సురేఖపై నాగార్జున రెండు పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేశారు. వాటిపై వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. ఇప్పుడు ఆ అంశానికి ప్రాధాన్యత లేదని కోర్టుకు చేరిందని ఇక రాజకీయం ఏమీ లేదని కాంగ్రెస్ తేల్చేసోంది. సురేఖతో రాజీనామా చేయించాలని హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలకు సూచనలు చేసినట్లుగా ప్రచారం జరిగింది. ప్రియాంకా గాంధీ అక్కినేని అమలతో మాట్లాడారని కూడా చెప్పుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి కొండా సురేఖను రాజీనామా చేయాలని అడిగినట్లుగా లేదని కనీసం మందలించినట్లుగా కానీ ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. పైగా కొండా సురేఖ ఒంటరి కాదని ఆమెను అదే పనిగా టార్గెట్ చేస్తే మేమంతా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగానే హెచ్చరికలతో కూడిన ప్రకటనలు చేశారు.



ఆ తర్వాత నాగార్జునపై కబ్జా కేసు కూడా నమోదు అయింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కొండా సురేఖకు కాంగ్రెస్ పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచిందని స్పష్టమవుతోదంని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా స్పందించలేదు. కానీ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన తర్వాత ఓ మీడియా సమావేశంలో పరోక్షంగా స్పందించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను కామెడీ చేశారు. పరువు నష్టం దాఖలు చేశారట.. పరువు నష్టం పిటిషన్ అని ఎద్దేవా చేసే ప్రయత్నం చేశారు. ఆ ప్రకారం చూస్తే కొండా సురేఖ విషయంలో రేవంత్ రెడ్డి ఏ మాత్రం అసంతృప్తికి గురి కావడం జరగలేదని ఆమెకు పూర్తి స్థాయిలో సపోర్టుగా ఉన్నారని అర్థమవుతుంది. నిజానికి ఇలాంటి రాజకీయ వివాదాలు వచ్చినప్పుడు సొంత పార్టీ నేతలకు నైతికంగా మద్దతుగా నిలకవకపోతే పార్టీ నేతల్లో స్థైర్యం తగ్గిపోతుంది. తమపై విపక్షాలు ఏదైనా వివాదాలు సృష్టించినా ఇంతేనా అనుకుంటారు. అదే సమయంలో విపక్ష పార్టీలకు బలం వస్తుంది. అలాంటి వివాదాలను మరిన్ని తెరపైకి తెస్తారు. ఈ రాజకీయంపై రేవంత్ రెడ్డికి స్పష్టత ఉంది కాబట్టి బీఆర్ఎస్ ట్రాప్‌లో పడలేదని చెబుతున్నారు. నాగార్జున విషయంలో కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి సానుకూల అభిప్రాయం లేదు. బీఆర్ఎస్ నేతలతో నాగార్జునకు మంచి సంబంధాలు ఉన్నాయనేది బహిరంగరహస్యం. ఆయన ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఆర్థిక వనరుల పంపిణీలో ఒక టూల్ అని గట్టిగా నమ్ముతారు. అందుకే కొండా సురేఖ వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పెద్దగా స్పందించలేదు. సురేఖకు నైతిక మద్దతు అందించారు. కొండా సురేఖకు అండగా ఉండటంలో రేవంత్ పర్ ఫెక్ట్ స్ట్రాటజీని పాటించారని కాంగ్రెస్ వర్గాలు కూడా సంతృప్తిగా ఉన్నాయి.

# రోజుకు 110 కోట్ల మద్యం

**హైదరాబాద్ :** తెలంగాణలో దసరా సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు కూడా భారీగా జరిగాయి. 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా, బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. పండగంటే ప్రతి ఇంట్లో మటన్ ముక్క, మద్యం చుక్క ఉండాల్సిందే. దీంతో రాష్ట్రంలో గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 25 శాతం(5 రోజుల్లో) అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారులు అంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది దసరాతో పోలిస్తే ఈ సారి ఐదు రోజుల్లో అమ్మకాలు 15 శాతం పెరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో రోజుకు రూ.124 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 10న రికార్డు స్థాయిలో రూ.139 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్ షాపులకు తరలించారు. ఒకే రోజు ఏకంగా 2.35 లక్షల బీర్లు వైన్ షాప్ లకు చేరాయి. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా రోజుకు లక్ష కేసుల వరకు రూ.100 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి.5 రోజుల మద్యం విక్రయాలు పరిశీలిస్తే రోజుకు 1.20 లక్షల కేసుల మద్యం, 2 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. ఈనెల 1 నుంచి గణాంకాలను పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గత 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. గతేడాది అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.800 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా....ఈ ఏడాది 10 రోజుల్లో గతంలో కుంటే 6.55 శాతం మద్యం అదనంగా లాగించేశారని గణాంకాలు చెబుతున్నాయి.

## ప్రైవేట్ ఉద్యోగాల్లో వారికి ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోర్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు. సుహాసిని –హెల్ప్ లైన్ అడ్మినిస్ట్రేటర్, ఎం. లక్ష్మీ –ఐ టి సూపర్‌వైజర్, కాల్ ఆపరేటర్లుగా మామిడి లావణ్య, కే. లలిత, పార్వతమ్మ , మేడి శ్రీకాంత్, కే. నాగలక్ష్మి, ఎం. రజిత, సిహెచ్ సుమిత్ర తదితరులు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

కాకపోవడంతో ఇప్పటికే మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ పదవీ కాలం ముగిసినప్పటికీ గౌరవ వేతనాలను కూడా పూర్తిగా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మంథని నియోజకవర్గంలో మానేరుపై రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి 97.91కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

## కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

సంగారెడ్డిలో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమంటూ వారికి నివాళుర్పించారు. అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. అన్ని కులాల వారు కలిసి బతుకమ్మ పండగను పంచుకోవడం, గ్రామాలు అంతా జమ్మి పెట్టుకుని అలయ్ బలయ్ చేసుకోవడం నిజంగా మన సంప్రదాయమన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి లో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించిందని.. కానీ, ఇప్పుడు ఆ పని కూడా సరిగా చేయడంలేదని ఆరోపించారు. రైతుబంధు లేదని.. బతుకమ్మ చీరెలు లేవని.. రుణమాఫీ కూడా జరుగలేదన్నారు. డిసెంబర్ 9, పంద్రాగస్టు కూడా ముగిసిందని.. ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. మంత్రులు డిసెంబర్ 9కి రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని.. కానీ, ఏడాది కాలం గడిచినా అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

-మొదటిపేజీ తరువాయి

సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వురుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

## రోజుకు 110 కోట్ల మద్యం

**హైదరాబాద్ :** తెలంగాణలో దసరా సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు కూడా భారీగా జరిగాయి. 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా, బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. పండగంటే ప్రతి ఇంట్లో మటన్ ముక్క, మద్యం చుక్క ఉండాల్సిందే. దీంతో రాష్ట్రంలో గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 25 శాతం(5 రోజుల్లో) అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారులు అంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది దసరాతో పోలిస్తే ఈ సారి ఐదు రోజుల్లో అమ్మకాలు 15 శాతం పెరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో రోజుకు రూ.124 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 10న రికార్డు స్థాయిలో రూ.139 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్ షాపులకు తరలించారు. ఒకే రోజు ఏకంగా 2.35 లక్షల బీర్లు వైన్ షాప్ లకు చేరాయి. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా రోజుకు లక్ష కేసుల వరకు రూ.100 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి.5 రోజుల మద్యం విక్రయాలు పరిశీలిస్తే రోజుకు 1.20 లక్షల కేసుల మద్యం, 2 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. ఈనెల 1 నుంచి గణాంకాలను పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది.

# సంపాదకీయం

## అనితర సాధ్యుడు అబ్దుల్ కలామ్

అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం. హార్ట్ స్టంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దిన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబుల్బుద్దిన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురంలో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలను కున్నాడట. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎన్ఐటీల్లో చేరాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్షిప్ సహాయంతో ఎం ఐ టి లో ఎరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓ (%ఱ=ఱూ%)లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక ఓవర్ క్రాఫ్ట్ డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రోగా (%×ూ=ా%) పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజినీరుగా సెలక్ట్ అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (%ూూ-×××%)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు. దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3 మీదే కళ్ళు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 లాంచ్ అయింది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ ఫెలిపోయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరై పోయాయి. మళ్ళీ తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జూలై 1980 లో ఎస్ఎల్వి-3 రోహిణి విజయ వంతంగా ప్రవేశ పెట్టింది..అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది. ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని, పృథ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిసైల్ మాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి, క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హొదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-అణుపరీక్షలు విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగ స్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1898లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోక్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో వుంది. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాం మన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కవ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వం "భారతరత్న"' "పద్మవిభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. 84 సంవత్సరాల వయసులో జూలై 27, 2015 సోమవారం సాయంత్రం షిల్లాంగ్‌లోని ఏఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మధ్యలో కుప్పకూలి పోయి, స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించబడి, 45 నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశారు.

# హ్యాండ్ వ్యాష్: వ్యాధుల నివారణ

"గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే" అనేది వ్యాధులను నివారించడానికి మరియు ప్రాణాలను కాపాడటానికి సులభమైన, సమర్థవంతమైన మరియు సరసమైన మార్గంగా సబ్బుతో చేతులను శుభ్రపరచడం కోసం అంకితం చేయబడిన వార్షిక గ్లోబల్ అడ్వకేసీ డే. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అక్టోబర్ 15... ప్రతి సంవత్సరం, సబ్బుతో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతపై ప్రపంచంలో అవగాహన పెంచడానికి ఈ రోజు ఒక వేదికగా ఉపయోగ పడుతుంది. తినే ముందు చేతులు కడుక్కోమని చెప్తే చాలా మంది, తిన్నాక ఎలాగు కడుక్కుంటాం కదా అంటారు. మరికొంత మంది అయితే, 'నిత్యావసర కార్యక్రమాలు నిర్వహించి కూడా చేతులు కడుక్కోకుండా అలాగే వస్తారు 'అవసరమేముంది అంటారు. వారి చేతుల్తో మీకు షేక్ హాండ్ ఇచ్చి, ఆ తర్వాత మీరు అదే చేతుల్తో భోజనం చేస్తే ఒక్కసారి మీ పరిస్థితి ఊహించుకోండి. అందుకే చేతులు కడుక్కోవటం అనేది ఎంతో ముఖ్యమైనది, చేతులు కడుక్కోవడం ప్రాముఖ్యత గుర్తించి, దీనిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రతీ ఏడాది అక్టోబర్ 15న 'ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవం నిర్వహిస్తున్నారు. చేతులు కడుక్కోక పోవడం ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించడమే ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఆహారాన్ని సురక్షితంగా ఉంచడంలో, వ్యాధులను నివారించడంలో మరియు పిల్లలు బలంగా ఎదగడానికి హ్యాండ్ వాషింగ్ ఒక ముఖ్యమైన భాగం. ప్రతి సంవత్సరం, 200 మిలియన్లకు పైగా ప్రజలు గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేను జరుపుకుంటారు.అరచేతులు శుభ్రంగానే కనిపించినా వాటి మీద కోటాను కోట్ల సూక్ష్మజీవులు ఉన్నాయని ఊహించ గలరా? నీళ్లతో చేతులు కడుక్కున్నా అవి పోవు. సబ్బుతో కానీ, హ్యాండ్‌వాష్ ద్రావకంతో కానీ దాదాపు 20 సెకన్లు కడుక్కుంటేనే చేతులు శుభ్రంగా ఉన్నట్టు. ప్రతి రోజూ భోజనం చేయడానికి ముందు, మల విసర్జనకు వెళ్లొచ్చిన తర్వాత ఇలా చేతుల్ని శుభ్రపరుచు కోవడం మనల్ని ఎన్నో అనారోగ్యాల బారి నుంచి రక్షిస్తుంది. చేతులు కడుక్కోకుండా ఉండడం వల్ల ఎన్ని రోగాలు దాడి చేసే అవకాశం ఉందో తెలుసా? రెండు వందలకు పైనే! ఆ రోగాల్ని కలిగించే సూక్ష్మజీవులు ఉండేది అరచేతుల్లోనే. ఏటా ప్రపంచ వ్యాప్తంగా 35 లక్షల మంది చిన్నారులు డయేరియా, నిమోనియా లాంటి రోగాల వల్ల మరణిస్తున్నారు. వీటిని నివారించడానికే ఈ కార్యక్రమం. ఓ అంతర్జాతీయ సర్వే ప్రకారం మన దేశంలో కేవలం 44 శాతం మంది మాత్రమే చేతుల శుభ్రత పాటిస్తున్నారని తేలింది. ఈ రోజు దేశదేశాల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆస్ట్రేలియాలో చేతుల శుభ్రతపై రాసిన పాటని పిల్లలందరూ ఆలపిస్తారు. తజికిస్తాన్‌లో పిల్లలు బొమ్మలు, పోస్టర్లతో ప్రచారం చేస్తారు. మడగాస్కర్‌లో సుమారు 35 లక్షల మంది బాలలు కలిసి ఒకేసారి సబ్బుతో చేతులు కడుక్కుంటారు. ఈ కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు కూడా పాల్గొంటారు. దక్షిణాఫ్రికాలో సుమారు 90 లక్షల మంది ఎసెమ్మెస్‌లను బట్వాడా చేస్తారు. ప్రపంచ బ్యాంకు, యునిసెఫ్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్ షిప్ ఫర్ హ్యాండ్ వాషింగ్' సంస్థ తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని 2008లో ప్రారంభించింది. అప్పుడు మన దేశం తరుపున క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్‌లు వేలాది మంది పిల్లల మధ్య సబ్బుతో చేతులు కడుక్కుని ప్రచారం చేశారు. సబ్బుతో చేతితో కడగడం వల్ల అతిసారం మరియు తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారించడానికి తక్కువ ఖర్చుతో కూడుకున్న మార్గం. న్యుమోనియా ఒక ప్రధాన మృత్యు ఒడి (తీవ్రమైన శ్వాసకోశ సంక్రమణ), ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న



పిల్లలలో మరణాలకు మొదటి కారణం. సంవత్సరానికి 1.8 మిలియన్ల మంది పిల్లలు మరణిస్తున్నారు. విరేచనాలు మరియు న్యుమోనియా కలిసి సంవత్సరానికి దాదాపు 3.5 మిలియన్ల పిల్లల మరణాలకు కారణమవు తున్నాయి. సబ్బుతో చేతితో కడుక్కోవడం వల్ల అతిసారం కేసులు 30% మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 21% తగ్గుతాయని అంచనా. కోవిడ్-19 మహమ్మారి సూక్ష్మ క్రిముల వ్యాప్తిని ఆపడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి అత్యంత ప్రభావ వంతమైన మార్గాలలో ఒకటి కూడా సబ్బు, నీటితో చేతులు కడుక్కోవడం. చేతులు శుభ్రంగా ఉంచడం వల్ల డయేరియా అనారోగ్యాలలో మరియు జలుబు లేదా ఫ్లూ వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను నివారించ వచ్చు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ఇంట్లో, సమాజంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా సబ్బు మరియు నీటితో చేతితో కడగడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. అనారోగ్యం బారిన పడకుండా మరియు ఇతరులకు సూక్ష్మ క్రిములను వ్యాప్తి చేయకుండా ఉండటానికి మనం తీసుకోగల ఉత్తమ చర్యలలో సబ్బు మరియు నీటితో చేతులు కడుక్కోవడం. 2008 లో గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ పార్ట్‌నర్‌షిప్ చేత "అందరికీ హ్యాండ్ హైజీన్" నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు మరియు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో సబ్బు మరియు నీటిని అందుబాటులోకి తీసుకు రావడంపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్రమైన నీరు మరియు సబ్బు వాడకం మంచి అలవాటు. సబ్బు మరియు శుభ్రమైన నీటితో చేతులు కడుక్కోనప్పుడు ప్రజలను అనారోగ్యానికి గురిచేసే అనేక సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందుతాయి. అందుకే హ్యాండ్ వాషింగ్ చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా బాత్రూమ్ ఉపయోగించిన తర్వాత, ఆహారాన్ని తయారు చేసేటప్పుడు, తినడానికి ముందు, మరియు దగ్గు, తుమ్ము లేదా మీ ముక్కును చీదడం వంటి ముఖ్య సమయాల్లో చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు వాటిని క్రమం తప్పకుండా కడగాలని, తినడానికి ముందు మరియు తరువాత, వాష్ రూమ్ ఉపయోగించిన తర్వాత లేదా ఇంట్లోకి ప్రవేశించేటప్పుడు చేతి పరిశుభ్రత పాటించాలి అనేది కొత్త భావన కానప్పటికీ... ప్రస్తుత ఆరోగ్య సంక్షోభం కారణంగా ఇది మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి సబ్బు మరియు నీటితో క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం ద్వారా అనేక ఇతర సంక్రమణ వ్యాధులు సోకకుండా నివారించాలి. కమ్యూనిటీలలో హ్యాండ్ వాషింగ్ సబ్బు మరియు నీటితో చేతులు కడుక్కోవడం సరళమైనది మరియు చవకైనది మాత్రమే కాదు, అనారోగ్యానికి గురయ్యే చిన్న పిల్లల సంఖ్యను కూడా గణనీయంగా తగ్గిస్తుంది . హ్యాండ్ వాషింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటానికి సహాయ పడుతుంది. ఈ సంవత్సరం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ రోజున, ఐక్యరాజ్య సమితికి ఫిన్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్ యొక్క శాశ్వత మిషన్లు, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ పార్ట్‌నర్‌షిప్, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు యునిసెఫ్, ఒక ఉన్నత-స్థాయి వర్చువల్ ఈవెంట్‌ను సమావేశ పరుస్తున్నాయి. 2020 ప్రచారంలో భాగంగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు భాగస్వాములు గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే ఈ సంవత్సరం థీమ్ "అందరికీ హ్యాండ్ హైజీన్". న్యుమోనియా, ఒక ప్రధాన వ్యాధిగా (తీవ్రమైన శ్వాసకోశ సంక్రమణ), ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో మరణాలకు మొదటి కారణం, సంవత్సరానికి 1.8 మిలియన్ల మంది పిల్లలు మరణిస్తున్నారు. విరేచనాలు మరియు న్యుమోనియా కలిసి సంవత్సరానికి దాదాపు 3.5 మిలియన్ల పిల్లల మరణాలకు కారణ మవుతున్నాయి. సబ్బుతో చేతితో కడుక్కోవడం వల్ల అతిసారం కేసులు 30% మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 21% తగ్గుతాయని అంచనా. సమాజంలో అందరూ ప్రస్తుతం మరియు భవిష్యత్తు కోసం సార్వత్రిక చేతి పరిశుభ్రతను సాధించాలి. చేతి పరిశుభ్రతకు ప్రపంచ ప్రాధాన్యత నివ్వాలి. ఆరోగ్య సంరక్షణ కార్మికులతో (పారిశుధ్య కార్మికులతో) శుభ్రమైన సంరక్షణ మరియు అంటువ్యాధుల నివారణలో పాల్గొనాలి. అన్ని సమాజాలలో సబ్బుతో చేతితో కడగడం యొక్క సాధారణ సంస్కృతిని ప్రోత్స హించాలి మరియు మద్దతు ఇవ్వాలి.

# కులగణనపై బీజేపీ చిత్తశుద్ధి ఏదీ?

దశాబ్దాల కాలంగా అన్ని రంగాల్లో తీవ్ర అసమానతలు... అణచివేతలను ఎదుర్కుంటున్న బీసీలకు కుల గణన చేపట్టి సమాన అవకాశాలు కల్పించాలని భావించడం నేరమా? అవుననే అంటున్నారు మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. ఇటీవల మహారాష్ట్రలో మాట్లాడుతూ కాంగ్రెస్ వాదులు అర్బన్ నక్సల్స్... దేశ విచ్ఛినకారులు అంటూ పరోక్షంగా రాహుల్ గాంధీని విమర్శించారు. తాజాగా హర్యానా ఎన్నికల్లో బీజేపీ మూడోసారి విజయం సాధించడంతో... కుల గణనతో దేశంలో చిచ్చు పెడుతున్న కాంగ్రెస్‌కు ఇక్కడి ఓటర్లు ఎంట్రీ ఇవ్వలేదంటూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీన్నిబట్టి బీసీ కుల గణనను మోడీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మరోసారి స్పష్టమైంది. కులగణనపై దాటివేత దోరణి అవలంభించినట్లయితే ఖచ్చితంగా తెలంగాణ బీజేపీ బీసీలకు వ్యతిరేకమే అని తేలిపోతుంది. దాన్నిబట్టి ఇక్కడి బీసీలు బీజేపీకి అనుకూలంగా ఉండాలో, దూరమవ్వాలో తేల్చుకుంటారు. కాబట్టి తెలంగాణ బీజేపీ నేతలూ.. మీ వైఖరిని స్పష్టం చేయండి. గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలంటూ బీసీ సంఘాల నాయకులు.. ప్రధాన రాజకీయ పార్టీల ప్రముఖులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం కుల గణనను చేపట్టలేదు. నిజానికి ప్రతీ పదేళ్లకు ఒకసారి జనగణన చేపట్టాల్సి ఉంటుంది. 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. దీంతో ఈ పదమూడేళ్లలో ఎంత జనాభా పెరిగింది? అందులో మతాల వారీగా...కులాల వారీగా ఉన్న జనాభా ఎంత? ఆయా కులాలు వర్గాల వారీగా సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులు ఎట్లా ఉన్నాయి? అనే అంశాలు తేలాలంటే జనగణనను కుల గణనతో చేపడితే పూర్తి సమాచారం తెలుస్తుంది.

ఓ పక్క తానే ఓ పెద్ద బీసీని అని చెప్పుకునే మోడీ ఈ దేశంలో 56 నుంచి 60 శాతంగా అత్యధిక జనాభా కలిగిన బీసీల విషయంలో ఎందుకు వ్యతిరేకంగా ఉన్నారు? అంటే మోడీ బీసీ కాదా? కుల గణనను వ్యతిరేకిస్తున్న ఆయనపై ప్రజలకు ఇదే అనుమానం వస్తుంది. అనుమానాలేంటి.. ఆయన గానుగ ద్వారా నూనె తీసే కులానికి చెందిన వారు.



గుజరాత్‌లో మోడీ కులం ఆధిపత్య జాబితాలో ఉండేది. ఆ తరువాత అక్కడి ప్రభుత్వం మోడీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చడం జరిగింది. మోడీని బీసీ జాబితాలో చేర్చడం కూడా ఒక పెద్ద ప్లాన్‌గా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ఒక ఆధిపత్య కులాన్ని బీసీ జాబీతాలో ఎందుకు చేర్చారు? అనేదే మొదటి ప్రశ్న. సరే చేర్చారు అనుకుందాం. చేర్చిన తరువాత బీసీగా చెప్పుకునే మోడీ ప్రధాని అయిన తరువాత బీసీలకు వ్యతిరేకంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకురావడంలో అర్థం ఏంటి? ఆ తరువాత కుల గణన చేపట్టమన్నా పెడచెవిన పెట్టడానికి కారణం ఏమిటి? కుల గణన చేపడతామన్న రాహుల్ గాంధీని దేశ విచ్ఛినకారిగా విమర్శించడం ఏమిటి? వీటన్నింటికీ సమాధానం 1990లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ మండల్ కమిషన్ ఇచ్చిన నివేదికను వీపీ సింగ్ ప్రభుత్వం అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎల్. కె అద్వాని చేపట్టిన రథయాత్రకు మోడీ దగ్గరుండి ఏర్పాట్లు చేయడమే కాకుండా.. ఆ రథయాత్రలో పాల్గొనడం. దీన్నిబట్టి మోడీ మొదటి నుండి ఆర్ఎస్ఎస్ ఐడియాలాజీతో బీసీలకు వ్యతిరేకంగా కొనసాగుతున్నారని అర్థం చేసుకోవచ్చు. బీసీ కుల గణన చేపట్టి రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తామని రాహుల్ గాంధీ గత పార్లమెంటు ఎన్నికలతో పాటు.. తాజాగా జరిగిన ఎన్నికల ప్రచారంలోనూ ప్రకటించారు. రాహుల్ ప్రకటనను మోడీ ప్రతీసారీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. కాబట్టి మోడీ ఉన్నంత వరకూ జాతీయ స్థాయిలో కుల గణన జరగదనేది క్లియర్‌గా తేలిపోయింది.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో భాగంగా అసెంబ్లీలో కుల గణనపై తీర్మాణం చేసింది. కుల గణన చేపట్టేందుకు వీలుగా బీసీ కమిషన్‌కు కొత్త కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రివర్గ ఉప సంఘం కూడా కులగణనను హైకోర్టు ఆదేశాల మేరకు డిసెంబరు 9లోపు పూర్తి చేయాలని... దానికి అవసరమైన విధి విధానాలను బీసీ కమిషన్‌కు పంపింది. మరి బీసీల అనుకూల పార్టీ మాది అని చెప్పుకునే రాష్ట్ర బీజేపీ నేతలు రాష్ట్రంలో బీసీ కుల గణనపై తమ వైఖరిని స్పష్టం చేయాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల గణను వ్యతిరేకిస్తున్నందున, మన రాష్ట్రానికి చెందిన ఆ పార్టీ నాయకులు కూడా ఆయన అడుగు జాడల్లోనే నడుస్తారా? ప్రస్తుతానికి మోడీని కాదని వారు కుల గణనకు మద్దతు ఇచ్చే అవకాశమే లేదు. పైకి మాత్రం ఓట్ల కోసం మాది బీసీలకు మద్దతు ఇచ్చే పార్టీ అని చెప్పుకుంటారు.

నిజానికి బీజేపీ మొదటి నుండి హిందూ నినాదంతో ఓట్లు పొందడంపైనే దృష్టి పెట్టింది. ఆ ఎజెండాతోనే ఆ పార్టీ మనగలుగుతుంది. బీజేపీ నేతల దృష్టిలో బీసీలు హిందువులు కాదనేది వారి విధానాలను బట్టి స్పష్టమవుతోంది. ఒకవేళ బీసీలూ హిందువుల్లో భాగమే అని అనుకుంటే.. మరి బీసీలు విద్యా, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదగకూడదా? అనేది ప్రశ్న. ఖచ్చితంగా ఎదగాలని అనుకుంటే ప్రస్తుతం బీసీల జనాభా ఎంత?... వారి సామాజిక పరిస్థితి ఏమిటి? అని తేలితేనే కదా? మీరెట్లాగూ కుల గణన చేపట్టరు, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనను స్వాగతిస్తారా?.. వ్యతిరేకిస్తారా? తేల్చాల్సిన అవసరం ఉంది. ఒకవేళ కులగణనపై దాటివేత దోరణి అవలంభించినట్లయితే ఖచ్చితంగా తెలంగాణ బీజేపీ బీసీలకు వ్యతిరేకమే అని తేలిపోతుంది. దాన్నిబట్టి ఇక్కడి బీసీలు బీజేపీకి అనుకూలంగా ఉండాలో, దూరమవ్వాలో తేల్చుకుంటారు. కాబట్టి తెలంగాణ బీజేపీ నేతలూ మీ వైఖరిని స్పష్టం చేయండి.

# క్రీడా ప్రాంగణాలు ఇలా !! ఆడేదెలా.?

**అలంకారప్రాయంగా క్రీడా ప్రాంగణాలు..**
**క్రీడా బోర్డు ఓకే..మరి వసతులేవి.?**
**యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆటల పట్ల ఆసక్తి పెంచాలి..**
**కొత్త సర్కార్ అయిన పట్టించుకోవాలని వేడుకోలు..**

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్14 (సూర్యరేఖ)** మండలంలో దాదాపు అన్ని పంచాయతీల్లో 2022లో ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు నెలకొల్పింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వాటిని ఏర్పాటు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఆటలపై మక్కువ పెంచి,క్రీడల్లో రాణించాలన్న సంకల్పంతో ప్రభుత్వం నెలకొల్పిన క్రీడా ప్రాంగణాలు అలంకార ప్రాయంగానే మిగులుతున్నాయి.ప్రతీ పంచాయతీలో కచ్చితంగా క్రీడా మైదానం ఉండాల్సిందేనన్న ఉద్దేశంతో రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు వెచ్చించి నెలకొల్పిన క్రీడా ప్రాంగణాలు పేరుకు మాత్రమే అన్నట్లు ఉండటంతో అతీ గతీలేకుండా పోతున్నాయి.ఒ?కవేళ ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకపోతే ప్రైవేట్ స్థలాలు అద్దెకు తీసుకొని క్రీడా ప్రాంగణాలు నెలకొల్పారు.గ్రామీణ




క్రీడాకారుల ప్రోత్సాహానికి క్రీడా ప్రాంగణాలు నెలకొల్పాలన్న ప్రభుత్వ సంకల్పం మంచిదే అయినా,ఆచరణ లేకపోవడంతో క్రీడాకారులకు ఉపయోగం లేని పరిస్థితి తలెత్తింది. మైదానాలు ఏర్పాటు చేసినా ఆ ప్రాంగణాల్లో మౌలిక వసతులు,క్రీడా పరికరాలు,సామగ్రి లేకపోవడం వల్ల ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి.యువతీ యువకులు, క్రీడా ప్రాంగణాల్లో ఆడుకోవచ్చని సంబురపడ్డారు.క్రీడా ప్రాంగణాల బోర్డులు చూసి త్వరలో క్రీడా సామగ్రి, పరికరాలు వస్తాయని ఆశించారు.ఏండ్లు దాటుతున్నా,ఏ క్రీడా ప్రాంగణంలోనూ పరికరాల ఊసేలేదు.కేవలం క్రీడా




ప్రాంగణాల బోర్డులు మాత్రమే దర్శనమిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల్ని ప్రోత్సాహించాలంటే ఆ గ్రామంలో ఉన్న గ్రౌండ్‌లను శుభ్రపరచాల్సిన పరిస్థితి ఉంది.యువత చెడు అలవాట్లకు బానిస అయ్యే విధంగా ఉంది.ప్రభుత్వం క్రీడా వస్తు సామగ్రిని త్వరితగతిన అందించడం ద్వారా ఆటల పట్ల ఆసక్తి పెంచాలి,కాంగ్రెస్ ప్రభుత్వమైనా ప్లే గ్రౌండ్ పై దృష్టి సారించి,క్రీడా ప్రాంగణాల్లో సౌకర్యాలు,పరికరాలు అందించి, యువత మత్తువైపు కాకుండా ఆటల వైపు సాగేలా గ్రౌండ్ వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

## దుర్గమ్మ లడ్డును కైవసం చేసుకున్న పెద్ద పైడిరెడ్డి పరివార్..



**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ 20వ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ వారి తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును వేలంపాటలో పెద్ద పైడిరెడ్డి పరివార్ రూ.18500,వేలకు కేవలం చేసుకోగా మరో రెండు లడ్డులు భవాని డీజే సౌండ్ రూ.7వేలు, దీకొండ మైసమ్మ యూత్ రూ.3 వేలకు కైవసం చేసుకున్నారు.దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు కొనుగోలు చేసిన వారిని అలాగే నిమజ్జన ప్రసాద దాత చల్మేటి భాగ్యలక్ష్మి నరేందర్,లను దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.వారికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్,చంద్రకాంత్ గౌడ్, కరుణాకర్, పెద్ద పైడిపరివార్,దికొండ మైసమ్మ యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలు..



**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మండల మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే రోహిత్ రావు ఆధ్వర్యంలో పంపిణీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి 5 సభ్యులను నియమించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, చంద్రవర్ధిని,లింగంగౌడ్,నసీరుద్దీన్,రవీందర్ రెడ్డి, అందే స్వామి,యాదగిరి,సూరా రాములు,సురేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ 2005-06బ్యాచ్ కు సంబంధించిన పదవ తరగతి విద్యార్థులు సోమవారం పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సంఘటితంగా ఏర్పడి అప్పట్లో విద్యాబుద్ధులు అందించిన గురువులకు ఆత్మీయంగా పలకరించి వారిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...19 సంవత్సరాల తర్వాత స్నేహితులందరం కలుసుకోవడం ఆత్మీయంగా పలకరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అందరం ఒకే విధంగాపై కలుసుకోవడం చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ఆటపాటలతో విందు వినోదాలతో సాయంత్రం వరకు స్నేహితులందరూ ఉల్లాసంగా గడిపారు.అనంతరం ఉపాధ్యా



యులకు పూర్వ విద్యార్థులకు మెమెంటోస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, కన్యాలాల్, భూపాల్ వై.తిరుపతి,శంకర్,పృద్విదర్ రావు, రామచంద్రం వేణుగోపాల్,పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్ దాబాలో నగదు చోరి




**నిజాంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామని చెందిన మంగలి పల్లి స్వామి గత సంవత్సరం గ్రామ శివారులోని కమాన్ వద్ద ఎంఎన్ దాబా నడుపుతున్నాడు. శనివారం దసరా పండుగ పూజ చేసుకొని ఇంటికి వెళ్ళిపోయిన అతను తిరిగి ఉదయం సమయంలో దాబా వద్దకు వచ్చి చూడగా వస్తువులన్నీ చెల్లాచెదారంగా పడి ఉన్నాయి.తలుపులు తాళం పగలగొట్టి డ్రాలో ఉన్నటువంటి సుమారు రూ.10వేలు ఎత్తుకెళ్లారని బాధితుడు మంగలిపల్లి స్వామి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా ఉద్యమ నాయకుడు కొంతం యాదిరెడ్డి



**తుర్కయంజాల్,అక్టోబర్14(సూర్యరేఖ)**ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరామ్ నివాసంలో ఉద్యమ నాయకులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో కలిసి శాలువతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ...ఉద్యమకారులకు ఇచ్చిన హామీని త్వరగా అమలు చేసే విధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాలని కోదండరాంని కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కారింగుల నరేందర్, బాబూలాల్,వైద్యుల శ్రీకాంత్,పి.కృష్ణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# జై భీమ్ యూత్ నూతన కమిటీ ఎన్నిక..

**యూత్ అధ్యక్షునిగా మరారి వివేక్**
**యూత్ అభివృద్ధికి,అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి..**
**యూత్ నిబంధనలకు కట్టుబడి పని చేస్తాం..**

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 14(సూర్యరేఖ)** యాచారం మండలం నందివనపర్తి గ్రామం ఎస్సీ కాలనీలోని జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సీనియర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షునిగా మరారి వివేక్,ఉపాధ్యక్షుడు తెలగమల్ల పృద్వి,ప్రధాన కార్యదర్శి భూపతి గౌతమ్,సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ శ్రీకాంత్, మధుకర్,కోశాధికారి మరాటి అరుణ్,సాంస్కృతిక కార్యదర్శి పంబాల శివాజీ,తెలగమల్ల కార్తీక్,గుండె మధు, ప్రచార కార్యదర్శి తెలగమల్ల ప్రశాంత్,భూపతి నందు, శ్రీశైలం,ఆటల కార్యదర్శి భూపతి జీవన్,మరాటి నవీన్, పంబాల శివలింగం పెరుమాళ్ళ వంశీ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ...యూత్ అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనాలకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే నాతో నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా ఎన్నుకున్న యూత్ సీనియర్



సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూత్ నిబంధనలకు కట్టుబడి పనిచేసి జై భీమ్ యూత్ కి మంచి పేరు తీసుకొస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు కాలే యాదయ్య,రాధాకృష్ణ,పంబల యాదయ్య,ఆంజనేయులు, బండి అలెగ్జాండర్,మరాఠీ గణేష్,కిరణ్,తెలగమల్ల నరేందర్, ప్రవీణ్,శేఖర్,భూపతి రామకృష్ణ, శ్రావణ్, కృష్ణ,శివ, భరత్, పెరుమాండ్ల విక్రమ్,శెట్టిమళ్ల శ్రీకాంత్,గుండె క్రాంతి కుమార్, ప్రశాంత్,పవన్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గృహ వెలుగు ఆరాధన పండుగ..



**కొల్చారం,అక్టోబర్14 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి గృహ వెలుగు ఆరాధన పండుగను చిట్కుల్ ప్రెస్ బ్యూటర్ ఇంచార్జ్ రెవ.టి. సామ్యూల్,కోనాపూర్ సంఘ కాపరి జేమ్స్ రవీందర్, రంగంపేట సంతోష్ కుమార్,ఇవాంజెలిస్ట్ దైవ సేవకుల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా గృహ వెలుగు పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ...గృహ వెలుగు పండుగకు పెద్ద ఎత్తున మహిళలు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని,క్యాండిల్స్ వెలిగించి పాటలు పాడుకుంటూ సిలువ చుట్టూ తిరుగుతూ దేవుని పాటలను ధ్యానిస్తూ గృహ వెలుగు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు,పురుషులు సంఘ కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..


**అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 14(సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (40)ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీనే కార్యకర్తలకు అండగా ఉంటుంది





**మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి**

**రామాయంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే,జిల్లా పార్టీ అధ్యక్షాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్త బుస్సా సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదే విధంగా మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మార్గం యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించాడు.ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ 2 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ రూ. 4 లక్షల విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను సత్తయ్య సతీమణి బుస్సా ముత్యాలుకు,యాదగిరి సతీమణి మార్గం లక్ష్మిలకు సోమవారం పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం.దేవేందర్ రెడ్డి, హవెలిఘనపూర్ ఘనపూర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,అంజ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి.మెదక్ మాజీ వైసీపీ మార్గం అంజనేయులు,శమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం,మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్,నాయకులు కిష్టయ్య,రాజు,శ్రీనివాస్, రామచంద్రారెడ్డి,సతీష్ రావు, రాజేశ్వర్ రావు,యువ నాయకులు వినయ్, అనిల్, హరీష్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కౌన్సిలింగ్ ప్రారంభం..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 14**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవసాయ,వెటర్నరీ,ఉద్యాన యూజీ (అండర్ గ్రాడ్యుయేట్) కోర్సులలో ప్రవేశాలకు కౌన్సిలింగ్ సోమవారం ప్రారంభమైంది.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహిస్తున్న ఈ కౌన్సిలింగ్ ను రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి ప్రారంభించారు.తెలంగాణ ఎఫ్సెట్ - 2024 లో 369 ర్యాంకు పొందిన ఎం.స్ఫూర్తి రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో తొలి అడ్మిషన్ పొందింది. అలాగే,431,550 ర్యాంకు పొందిన వై.శేషపద్మిని ఎస్.ధరణి కుమార్ కూడా రాజేంద్ర నగర్ వెటర్నరీ కళాశాలలో బీవీఎస్సీ కోర్సులో సీటు పొందారు.అయితే, 732 వ ర్యాంకు వచ్చిన మహమ్మద్ సోహెల్ వరంగల్ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో సీట్ తీసుకున్నాడు.వ్యవసాయ,వెటర్నరీ,ఉద్యాన కోర్సులలో చేరడం వల్ల విద్యార్థులకు ఉన్న ఉపాధి ఉన్నత విద్యా అవకాశాల గురించి ఆయా విశ్వవిద్యాలయాల అధికారులు ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ గోపాల్ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జయశ్రీ,డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డాక్టర్ విజయలక్ష్మి,ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆధ్వర్యంలో ఈ తొలి విడత కౌన్సిలింగ్ ప్రారంభమైంది.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,అక్టోబర్ 14(సూర్యరేఖ)** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ సమస్యలపై దరఖాస్తు దారుల అర్జీలను సమర్పించారు.ఆయా దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులను అందజేశారు.ప్రజావాణి అనంతరం ఇందిరమ్మ కమిటీలు, ఎల్.ఆర్.ఎస్, దరఖాస్తులు,ప్రజావాణి పెండింగ్, ధాన్యం సేకరణ అంశాలపై అధికారులకు కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఇందిరమ్మ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని తెలిపారు.గ్రామ, మున్సిపల్ వార్డ్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు.అట్టి కమిటీల వివరాలు తెలుపుతూ సంతకం చేసిన జాబితాలు సమర్పించాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్,దరఖాస్తుల మేరకు సర్వే టీమ్ లు ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే త్వరితగతిన చేయాలని అన్నారు.క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా గత వారం వరకు 18182 అర్జీలను రాగా వాటిని పరిశీలించి సంబంధిత అధికారులు 17,455 అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందని,మిగతా 727 అర్జీలలో 533 పెండింగులో ఉన్నాయని,194 దరఖాస్తులు ఇతర శాఖలకు చెందినవి కాగా వాటిని ఆయా శాఖలకు బదిలీ చేశారని తెలిపారు. సోమవారం 49 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులు పరిశీలించాలని తెలిపారు.రైతులకు



ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,జడ్పీ సి.ఈ.ఒ.చందర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు..



**అందోల్,అక్టోబర్14(సూర్యరేఖ)** తాడనపల్లి పంక్షన్ హాలులో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ నిర్వహించి న అలై బలై కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మాజీ సర్పంచ్ నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.జంగి నుంచి మాజీ సర్పంచ్ నవీన్ ఆధ్వర్యంలో బస్సులలో కార్లల్లో భారీగా కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు.

## సంఖాపూర్ లో ఇందిరమ్మ కమిటీలు..



**రామాయంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)**నార్సంగి మండ ల పరిధిలో ని సంఖాపూర్ గ్రామంలో సోమవారం మెదక్ జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కేశవులు మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే రోహిత్ రావు ఆధ్వర్యంలో కమిటీలు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు.ప్రతి గ్రామానికి ఐదుగురు సభ్యులను నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సంతోష్,పరస శంకర్,పాపోళ్ల శ్రీనివాస్,పర్స రాయుడు, వెంకొల్ల యాదగిరి, కొండాపురం వెంకట్,పోశ గొనినర్సా గౌడ్, గంగి నాగరాజు,ఎండి కరీం,తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు ధర పలికిన శ్రీ భూలక్ష్మమ్మ అమ్మవారి చీర

**రూ.3.79 లక్షలకు దక్కించుకున్న గంజి లాలీశ్వర్**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 14** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పద్మశాలిపురం కాటేదాన్ శ్రీ భూలక్ష్మమ్మ దేవాలయంలో జై మాతాది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23వ దేవి నవరాత్రులు ఘనంగా జరిగాయి.ఈ మేరకు నవరాత్రి ఉత్సవాలు ముగిశాక అమ్మవారి పట్టుచీర వేలంపాటలో అమ్మవారి చీర ధర రికార్డు ధర పలికింది.ఈ మేరకు గంజి లాలీశ్వర్ పోటీపడి రూ.3.79 లక్షలకు చీరను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారి కృప లాలీశ్వర్ కుటుంబ సభ్యులపై ఉండాలని,అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## గగన్‌పహాడ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సూరెడ్డి వినయ్‌రెడ్డి

**రాజేంద్రనగర్,అక్టోబర్ 14** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్‌పహాడ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూరెడ్డి వినయ్‌రెడ్డి సర్కిల్ అధికారులను కోరారు.ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సూరెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో గగన్‌పహాడ్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గగనపహాడ్ లో రోడ్లు సరిగా లేవని తెలిసి కూడా ఎందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు.ఎటు చూసినా గుంతలుగా మారిన ప్రధాన రహదారి నుంచి లోపటికి వెళ్లే రోడ్డు దారుణంగా మారింద న్నారు.నెలలకొద్దీ ఇదే పరిస్థితిలో రోడ్లు ఉన్నాయని, అధికారు లు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని,కానీ ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించడం లేదని మండి




పడ్డారు.అంతేకాకుండా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని వివరించారు. డ్రైనేజీ మురుగు రోడ్లపై పారుతూ స్థానికంగా ప్రజలకు వ్యాధులను కలుగజేస్తుందని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మాగని శివకుమార్,సామ రాహుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి..

**ప్రజావాణికి మూడు ఫిర్యాదులు..**

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 14** ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మూడు ఫిర్యాదులు అందా యి.ఒకటి రోడ్డు,మరో రెండు రెవెన్యూకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఇప్పుడే డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ తెలిపారు.గగన్ పహాడ్, మధుబన్ కాలనీ బస్తీలకు చెందిన సమస్యలను ఆయా కాలనీల ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రజావాణి వేదికగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో పరిశీ లించి పనులు చెప్పడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే





పరిష్కరిస్తామని వివరించారు. నూతన సీసీ రోడ్ల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించినట్లు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని కమిషనర్ రవికుమార్ వివరించారు.ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని వెల్లడించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి.


**మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**కొల్చారం,అక్టోబర్ 14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి



వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా రాయికోడు మండలం పిపడపల్లిలో దుర్గాభవాని మాత శోభాయాత్ర..



**అందోల్,అక్టోబర్14(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మనండలం పిప్లడ పల్లిలో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది.ప్రతి రోజు అన్నదానం భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయం నుంచి పురవీధుల గుండా ఊరేగింపు సాగింది. చివరిరోజు ఆడపడుచులు భక్తి పాటలకు కోలలు ఆడుతూ యువకులు డాన్సులు చేస్తూ భారీ ఊరేగింపుగా అమ్మవారి శోభయాత్ర అనంతరం నిమర్జనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దుర్గా భవాని యూత్ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు యువకులు సోదరాసోదరి మనులు కులామతాలకు అతీతంగా హాజరై విజయవంతంగా పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శోభయాత్రకు వివిధ గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## డిసిసిబి యూనియన్ ఎంప్లాయిస్ కి 45 రోజుల బోనస్ ఇచ్చిన..

**టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య**



**తుర్కయంజాల్,అక్టోబర్ 14(సూర్యరేఖ)** దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో- ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య నివాసంలో డిసిసిబి యూనియన్ ఎంప్లాయిస్ కి దసరా పండుగ సందర్భంగా 45 రోజుల బోనస్ ఇచ్చినందుకు మర్యాదపూర్వకంగా ఈ సందర్భంగా శాలువా కప్పి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ వెంకటయ్య,జనరల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి,యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మొక్కును తీర్చుకున్న ఎమ్మెల్యే

**కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుర్గామాత యూత్ అసోసియేషన్ వారికి ఎమ్మెల్యే లక్ష రూపాయలు అందజేత..**



**రామయంపేట,అక్టోబర్ 14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్రలో ఆదివారం ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం అమ్మవారి ముందు గుమ్మడి కాయకొట్టి గత సంవత్సరంలో అమ్మవారికి మొక్కిన మొక్కును తీర్చుకున్నారు.ఆయన మొక్కులో భాగంగా దుర్గమాత పూజలో దుర్గమాత యూత్ అసోసియేషన్ వారికి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లక్ష రూపాయలు అందజేశారు.దుర్గామాత అసోసియేషన్ యూత్ వారు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డాక్టర్ చారి హాస్పిటల్ లో హర్షవర్ధన్ ను శాలువతో సన్మానించారు.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,ప్రతి పనిలో విజయం కలగాలని దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరి పైన చిరకాలం ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత యూత్ అసోసియేషన్ వారు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి..




**రామయంపేట,అక్టోబర్14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ.. ప్రజావాణి కార్యక్రమంలో నేడు భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఐదు వచ్చినట్లు ఆమె తెలిపారు.వాటిని పరిశీలించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని ఆమె పేర్కొన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను అందజేసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుల్జపూరు పాదయాత్ర మొదలు పెట్టిన భక్తులు..



**అందోల్,అక్టోబర్14(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి రాయి కోడ్ గ్రామ ప్రజలు తుల్జపూర్ వరకు పాద యాత్ర మొదలుపెట్టారు.మొదటి రోజు పాదయాత్ర ఆయా గ్రామాల నుండి తెల్ల వారుజామున 4 గంటలకు బయలుదేరి అయిదు రోజులు కాలినడకన భక్తులు తుల్జ పూర్ మత దర్శనంకు వెళ్లారు.అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకొని తిరిగి బయలుదేరి వస్తారు.ప్రతి సంవత్సరం దసరా మరుసటి రోజు అమ్మవారి దర్శనానికి కాలినడకన తులజాభవాని మాతాను తలుచు కుంటూ కోరిన కోరికలు తీర్చే తల్లికి నామ స్మరణతో భక్తులు మొక్కులు చెల్లించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందుతారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారికి కాలినడకన పాదయాత్రగా వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు.భక్తి మార్గంలో వెళ్లడం మా అదృష్టమని తుల్జ భవానీమాతా కోరిన వారికీ కొంగు బంగారమై అనుకున్న పనులను నెరవేరుస్తుందని తెలిపారు.అలాగే రాష్ట్రంలోని ప్రజలు పిల్ల పాపలతో చల్లగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని కోరారు. పాదయాత్రతో వెళ్లిన భక్తులు అమ్మను తలుచుకుంటే అనుకున్న పని నెరవేరుతుందని అపారమైన నమ్మకంతో అమ్మ దర్శనం లభించడం మా అదృష్టం అని, ఇలా ప్రతి సంవత్సరం నడవడంతో మాకు మనశ్శాంతి అలాగే మేము అనుకున్న పనులు నెరవేరుతు న్నాయని తెలిపారు.అమ్మ ఆశీస్సులు మా కుటుంబాలపై ఉంటున్నాయని అలాగే ప్రతి ఒక్కరు కూడా చల్లగా నిండు నూరేళ్లు ఉండాలని మొక్కుకుంటూ వెళ్లడం జరుగుతుందని భక్తులు తెలిపారు.పాదయాత్రలో వెళుతున్న భక్తులు పార్వతి కేదారినాథ్, నల్లంపల్లి శేఖర్,బోయినిశంకర్, నాగమణి,గువ్వల నాగయ్య,నాట్కారి గోపాల్,యర్రగొల్లా శివకుమార్,మంగలి నరేష్,ఇడిగి విష్ణువర్ధన్,చాకలి రాము,చాకలి శ్యామ్,బోయిని సంగమ్మ,చాకలి వైష్ణవి,నట్కరి మల్లమ్మ,బగిలి మంజుల రాయికోడ్ మంగలి లక్ష్మి,మల్లీశ్వరి తదితరులు ఉన్నారు.

# సన్న వడ్లకు కష్టకాలం

**మహబూబ్‌నగర్ :** వ్యవసాయరంగంలో అధునాతన సాంకేతిక అందుబాటులోకి వస్తున్నా వాటి పట్ల రైతుల్లో అవగాహణ కల్పించటంలోనే తగిన వేగం అందుకోలేక అధికార యంత్రాగం ఆపసోపాలు పడుతోంది. ప్రభుత్వం ఆశించిన ఫలితాలు అందించటంలో వెనుకబడుతోంది. రాష్ట్రంలో తొలిసారి ధాన్యం గింజల కొలతల ప్రక్రియ రైతుల్లో భయాలను పుట్టిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో నేలల స్వభావం ,వాతావరణం తదితర అంశాల వల్ల ధాన్యం గింజ సైజులో కొద్దిగా మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని , అటువంటి రకాలను సన్నధాన్యంగా గుర్తించకపోతే నష్టపోతామన్న సందేహాలు రైతులనుంచి వ్యక్తమవుతున్నాయి.బియ్యం గింజల కొలతల ప్రక్రియ పట్ల వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ, పౌరసరఫరాల శాఖలకు చెందిన వాటిలో ఏవి ఇంతవరకూ రైతుల్లో సరైన అవగాహన కల్పించలేకపోయాయి. రాష్ట్ర వ్యవసాయరంగం చరిత్రలో ఇప్పటివరకూ ధాన్యానికి కనీస మద్దతు ధరలు ..వాటి గ్రేడ్‌లను బట్టి నిర్ణయిస్తూ వచ్చారు. ఏగ్రేడ్ ,కామన్ గ్రేడ్ రకాలుగానే ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తూ వస్తోంది. ఏ గ్రేడ్ రకానికి కామన్ గ్రేడ్ కంటే 20రూపాయల మేరకు అధికంగా ధర చెల్లించేవారు. ఇక సన్నరకం ధాన్యం అయినా , దొడ్డు రకం ధాన్యం అయితే ఇదే గ్రేడ్‌ల కిందే కొనుగోలు జరిగేవి.సన్నరకం ధాన్యం అధికంగా ప్రైవేటు వ్యాపారులే కాస్తో కూస్తో అధికంగా ధర చెల్లించి కొనుగోలు చేస్తుండటంలో ఈ రకం ధాన్యం కూడా ధాన్యం సేకరణ కేంద్రాలకు తక్కవగానే వచ్చేది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సన్నరకాల వరిసాగును ప్రొత్సహిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సన్నరకాలు పండించే రైతులకు క్వింటాలకు రూ.500 బోనస్ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ రకాలకు రూ.2300 ధరను ప్రకటించింది.కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే ధరలతో కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని సేకరిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బిపిటి ,ఆర్ఎన్ఆర్, 15048, హెచ్ఎంటిసోనా , జై శ్రీరాం తదితర 33వరిరకాలను సన్నరకం ధాన్యాలుగా గుర్తించి ఆ మేరకు ఈ రకాలకు మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ ప్రకటించింది.చిన్న చిన్న వస్తువుల కొలతలు నిర్ధారించే కాలిపర్స్ సాయంతో సన్నధాన్యం గుర్తింపు ప్రక్రియను చేపట్టనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.గ్రెయిన్ కాలిపర్స్ ద్వారా ఈ కొలతలను నిర్వహించనున్నారు. రైతులు బస్తాల్లో తెచ్చిన ధాన్యం నుంచి పరీక్ష నిమిత్తం పది గింజలను తీసుకుంటారు .ఈ గింజల



పొట్టు తీసిన తర్వాత బియ్యం గింజను గ్రేయిన్ కాలిఫర్స్ సాయంతో కొలత వేస్తారు .గింజ పొడవు 6 మిల్లీమీటర్లు మించరాదు. అదే విధంగా గింజ వెడల్పు 2మి.మి మించకుండా ఉంటే వాటిని సన్నరకంగా పరిగణిస్తారు. బియ్యం గింజ పొడవు వెడల్పు నిష్పత్తి 2.5 కటే ఎక్కువ ఉంటే వాటికి ప్రాధాన్యత ఇస్తారు. బియ్యంలో తేమ కూడా 17శాతం లోపే ఉండాలి. ఈ పరీక్షలకు నిలిచిన ధాన్యం మాత్రమే సన్నరకంగా ఎంపిక చేసి వాటికి మాత్రమే క్వింటాలకు రూ.500బోనస్ కలిపి మొత్తం రూ.2820 ప్రభుత్వం ఆ రైతుకు చెందిన బ్యాంకు ఖాతాకే నిధులు జమ చేస్తుంది. తొలిసారి సన్న రకం ధాన్యం సేకరణను ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతుండటంతో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతై వాటిని వెంటనే పరిష్కరించేందకు ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. మండల స్థాయిలో కమిటీలను నియమించింది. తాసిల్దార్ , ఎంపిడివో, ఎస్ఐ, ఏఈవో, ఐకెపి ఎపిఎంవో, పిఏసిఎస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్, మెప్మా సిఈవోలను ఈ కమిటీల్లో సభ్యులుగా నియమించింది. ఈ కమిటిలకు ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో అవగాహణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు.రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ కింద అన్ని రకాల పంటలు కలిపి మొత్తం కోటి 29లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగులోకి వచ్చాయి. ఇందులో 65.49లక్షల ఎకరాల్లో వరి సాగులోకి వచ్చింది. వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో రైతుల పంట పొలాలు పరిశీలించింది. రైతు పేరు, అధార్ నెంబర్, పొలం సర్వే నెంబర్ , సాగు చేసిన పంట, పంటలో విత్తన రకం ,విస్తీర్ణం తదితర అంశాలను ఈ క్రాప్ పోర్టల్ ద్వారా నమోదు చేశారు. రైతులు తాము పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు, వ్యవసాయ మార్కెట్లకు తీసుకుని వేళితే ముందుగా వ్యవసాయాశాఖ అధికారుల ద్వారా ఈ క్రాప్ ధృవీకరణ పత్రం తీసుకోవాలి.అందులో ఆ రైతు పంటకు సబంధించిన అన్ని వివరాలు పొందు పరిచి ఉంటాయి. ప్రభుత్వం ఖరీఫ్ ధాన్యంలో 91లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసింది. అందులో 50లక్షల టనులు సన్నరకం ధాన్యమే వస్తుందని అంచనా వేసి ఆమేరకు కొనుగోలు ప్రణాళికలను సిద్ధం చేసింది. ధాన్యం నుంచి గింజలను తీసి శాంపిల్ కింద బియ్యం గింజలను కొలిచే క్రమంలో ఈ క్రాప్ ధృవీకరణ పత్రం కూడా ప్రామాణికంగా మారనుంది. రైతులు తాము పండించిన ధాన్యం శాంపిళ్ల పరీక్షలో తేడాలు వస్తే ఒకటికి నాలుగు సార్లు ధాన్యం గింజలను పరీక్షకు పెట్టి ఈ క్రాప్ పత్రాన్నికూడా ఆధారంగా చూపాలని అధికారులు సూచిస్తున్నారు.

# దసరా పోయింది... దీపావళికైనా

**నిజామాబాద్ :** సార్ మంత్రి అవుదామనుకుంటున్నా. ఆగవయా నువ్వొకడివి. అసలే అధిష్టానం ఒప్పుకుంట లేదు. సార్ ఇప్పుడేమైంది. మంచిరోజులు లేవయా బాబు. సార్ దసరా వచ్చేసింది. మనం అధికారంలోకి వచ్చి కూడా ఏడాది కాబోతుంది. అమాత్య అదృష్టం ఎప్పుడు. అమాస అడ్డమొస్తుంది. దీపావళి అయిపోని అధిష్టానం ఒప్పుకుంటే అప్పుడు చూద్దాం. అవునా సార్.. ఇంకెన్నాళ్లు ఈ ఎదురుచూపులు. మేము ఈశ్వర్‌కి శపథ్ లేతాహు అని అనేదెప్పుడు అని నిరుత్సాహంలో ఉన్నారట ఆశావాహులు. అమాత్య పదవి రేసులో ఉన్నోళ్లు ఓవైపు డ్రీమ్స్‌లో.. మరోవైపు డైలమాలో ఉన్నారట.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి వాళ్లలో ఆశలు చిగురిస్తుంటాయ్. ఆయన హస్తిన నుంచి వచ్చాక గుడ్ న్యూస్ ఏం లేదని తెలిసి.. సల్లబడిపోతారు. ఇట్ల ఐదారు సార్లు ఎదురుచూసి..ఎప్పుడైతే గప్పుడాయని..విస్తరణ జరిగితే మాత్రం బెర్త్ దక్కేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారట. అయితే దసరా పండుగ మరోసారి ఆశావాహుల్లో ఆశలు రేపింది. కానీ ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేదన్న సంకేతాలు ఇచ్చిందట అధిష్టానం. దీంతో దీపావళి తర్వాతే క్యాబినెట్ ఎక్స్ పాన్షన్ ఉంటుందన్న చర్చ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది. ఇంకేముంది అమాత్య బెర్తులు ఆశిస్తున్న వారంతా ఒక్కసారిగా నీరుగాపోయారని తెలుస్తోంది.మంత్రి వర్గ విస్తరణపై చాలామంది ఎమ్మెల్యేలు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఈసారి తమకు మంత్రి పదవి దక్కడం ఖాయమని తమ అనుచరులతో దీమాగా చెప్తున్నా రట. కొంతమంది ఎమ్మెల్యేలు అయితే తమకు అనుకూలంగా మీడియాలో పెద్ద ప్రచారం కూడా చేయించుకుంటున్నారట. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి..తమకు మంత్రి పదవి ఖాయమన్నట్లుగా ఫీలవుతున్నారట. సీఎం ఢిల్లీ టూర్ అప్డేట్స్‌పై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా అని సమాచారం తెలుసుకుంటు న్నారట. ఇలా రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న నేతల పరిస్థితి ఇలానే ఉంటోంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లడం, ఎమ్మెల్యేలు ఎదురుచూసి సల్లబడిపోవడం కామన్ అయిపోయింది. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదన్న చర్చ జరుగుతోంది. అనుకూలంగా ఉన్న వర్గాల ద్వారా ఢిల్లీ



పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్ లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఈ సారి ఎలాగైనా తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట. అయితే ఈ మధ్య ఢిల్లీ వెళ్లిన రేవంత్‌రెడ్డికి.. దీపావళి తర్వాతే క్యాబినెట్ విస్తరణపై ఆలోచిస్తామని ఏఐసీసీ పెద్దలు సంకేతాలిచ్చినట్లు టాక్. ఈ విషయం తెలిసిన ఆశావాహులంతా నిరాశకు గురైనట్లు పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి.అసలు మంత్రివర్గ విస్తరణ ఆలస్యం కావడానికి కారణాలు ఏమై ఉంటాయన్నది కాంగ్రెస్ నేతలెవ్వరికి అంతుపట్టడం లేదు. ఎందుకు కాంగ్రెస్ అధిష్టానం క్యాబినెట్ ఎక్స్‌పాన్షన్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం లేదని తలలు పట్టుకుంటున్నారట. మంత్రివర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధిష్టానం పెద్దలతో పలు మార్లు సంప్రదింపులు జరిపినా ఎందుకు పెండింగ్‌లో పెట్టారని ఆవేదన చెందుతున్నారట. ఇక ఇప్పుడు దీపావళి పండగ తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న సమాచారంతో మళ్లీ యథావిధిగా ఎవరి స్థాయిలో వాళ్లు మంత్రివర్గంలో చోటు కోసం లాబీయింగ్ మొదలుపెట్టారన్న టాక్ వినిపిస్తోంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటిపోయింది. డిసెంబర్ వస్తే ఏడాది అవుతుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పాటవుతుందనే మాట వినిపించినా అది కార్యరూపం దాల్చలేదు. మూడు నెలలుగా మంత్రివర్గ విస్తరణపై ఎన్నో ఊహాగానాలు కొనసాగుతున్నాయి. శ్రావణ మాసం అయిపోయింది. దసరా కూడా గడిచిపోయింది. ఇక దీపావళికి అయినా అమాత్య ఆశలు నెరవేరుతాయా లేదా అన్నది డౌట్‌గానే ఉందన్న చర్చ జరుగుతోంది.

## బఫర్ జోన్, ఎఫ్,టీఎల్‌లో గుర్తించేది ఎలా...

**హైదరాబాద్ :** హైడ్రా వ్యవస్థ తర్వాత హెచ్ఎండీఏ పరిధిలో ఇళ్లు, ప్లాట్లు కొనే విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు ఊఓఆం ప్రత్యేక వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది.హైదరాబాద్ లాంటి పెద్దపెద్ద నగరాల్లో స్థలాలకు, ఇళ్లకు, ఫ్లాట్లకు భారీగా డిమాండ్ ఉంటుంది. శివారు ప్రాంతాల్లో కూడా ఇదే రేంజ్ ఉంటుంది. అయితే కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాల్లో, చెరువుల్లో, నాలాల్లో, అటవీ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి విక్రయిస్తుంటారు. ఇలాంటి వాటిని కొని చాలా మంది నష్టపోతుంటారు. చెరువులు, నాలాల రక్షణే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చింది. చెరువులు, నాలాల పరిధిలో నిర్మించిన ఇళ్లను కూల్చివేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది ఇళ్లు లేదా స్థలాలు కొనుగోళ్లు చేసే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యమంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ వివరాలు తెలుసుకోవాలి. ఈ వివరాలను సింపుల్ గా తెలుసుకునేందుకు వీలుగా ఊఓఆం ఏర్పాట్లు చేసింది. హెచ్ఎండీఏకు చెందిన వెబ్‌సైట్‌లోకి వెళ్లి చెరువుల వివరాలతో పాటీ ఎఫ్టీఎల్, బపర్ జోన్ మ్యాప్ లను పొందవచ్చు. ఫలితంగా ఓ అంచనాకు రావొచ్చు. పైన పేర్కొన్న వెబ్ సైట్ లోకి వెళ్తే? జిల్లా, మండలం, గ్రామం సెలెక్ట్ చేసుకోవాలి. సర్వే నంబరును ఎంట్రీ చేస్తే ఆ ఊరిలోని అన్ని చెరువుల వివరాలు తెలుసుకోవచ్చు. ఎఫ్‌టీఎల్ కాలమ్ కూడా ఉంటుంది. క్లిస్ చేస్తే మ్యాప్ ఓపెన్ అవుతుంది. వెబ్ సైట్ లో క్యాడస్ట్రల్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేస్తే మరో మ్యాపు ఓపెన్ అవుతుంది. దీంతో ఆ చెరువు ఏయే సర్వే నంబర్ల పరిధిలో ఉందో తెలుస్తుంది. మ్యాప్‌లో నీలి రంగు లైన్‌తో ఉన్నది ఎఫ్‌టీఎల్ పరిధిని సూచిస్తుంది. ఆ పక్కనే రెడ్ కలర్‌తో ఉన్నదే బఫర్‌జోన్.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు





**రాజేంద్రనగర్,అక్టోబర్ 14** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ ఎస్‌పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిలకు దసరా వేడుకులను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు ఎ.రఘుయాదవ్, నోముల రాముయాదవ్,అరుణ్ ముదిరాజ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి,సురేష్ ముదిరాజ్,శ్రీకాంత్ యాదవ్,శ్రీకాంత్,భాస్కర్,ప్రవీణ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో సత్కరించి పూలబొకేలు అందజేసి,జమ్మి ఆకులను ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు.


## అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరైన మామిడిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు




**అందోల్,అక్టోబర్14(సూర్యరేఖ)** వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి మామిడిపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై కలిసి మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ రోషన్, రాయికోడ్ మండల మైనార్టీ ప్రెసిడెంట్ హఫీస్ పటేల్,మాజీ సర్పంచ్ హమీద్ పాషా,మారుతి,యాదవ్, నజీర్,అబ్దుల్ రెహమాన్,యువ నాయకులు రఫీక్ అన్వర్,కాజా,పాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్**





**రాజేంద్రనగర్,అక్టోబర్14** విజయదశమిని పురస్కరించుకొని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాలసాయి మాలిక్ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అమ్మవారి ఆశీ స్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ విజయదశమితో అందరిదశ మారాలని, సమాజంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని,ఆ కనకదుర్గమ్మ వారి దీవెనలు,ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.

## సంగారెడ్డి జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచిన అలయ్ బలయ్


**సంగారెడ్డి :** ఒకే రోజు ఆందోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, ఃఖీ పార్టీల వేర్వేరు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించడంతో జిల్లాలో పొలిటికల్ హీట్ పెరిగింది. తాడ్ దాన్ పల్లి వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో అలయ్ బలయ్, సంగుపేట వద్ద మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హజరయ్యారు. ఇరు పార్టీలు భారీ జనసమికరణకి ప్లాన్ వేసాయి. ప్రతి ఏడాది వేర్వేరు తేదీల్లో అలయ్ బలయ్ నిర్వహించే నేతలు, ఈ సారి ది ఒకే రోజు నిర్వహిస్తుండటంతో ఆందోల్ రాజకీయాలు వేడెక్కాయి.

## సాయిబాబా మరణం బాధాకరం

**హైదరాబాద్ :** జైలు నుండి విడుదల అయి స్వేచ్ఛ వాయువు పిల్చక ముందే సాయిబాబా మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సమాజ మార్పు కోసం హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సాయిబాబా. 10 మంది దోషులు తప్పించుకున్నా సరే ఒక నిర్దోషికి శిక్ష పడొద్దని న్యాయ సూత్రం ఉంది. జైలులో ఆయన దశాబ్ద కాలం బాధ అనుభవించారు. హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరం. శరీరం గాంధీ ఆసుపత్రికి డొనేట్ చేయడం గొప్ప విషయం. కేంద్రం అనుచివేత ధోరణితో వ్యవహరించిందని అన్నారు.

## ఆసక్తికర విషయం పంచుకున్న నిర్మాత

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'కంగువా'. శివ దర్శకత్వంలో ఇది రూపొందుతుంది. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా నెటిజన్లతో ముచ్చటించిన ఆయన 'కంగువా'లో ఏఐని ఉపయోగించినట్లు చెప్పారు. 'కంగువా'ను ఏకంగా 8 భాషల్లో ఒకేసారి రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నిర్మాత ఓ విషయం పంచుకున్నా రు. "తమిళ వెర్షన్‌కు సూర్య డబ్బింగ్ చెప్పగా.. మిగతా భాషల్లో ఏఐ సాయంతో డబ్బింగ్ పనులు పూర్తిచేయనున్నాం. డబ్బింగ్ పనుల కోసం కోలీవుడ్‌లో ఏఐని ఉపయోగించడం ఇదే తొలిసారి. ఇటీవల విడుదలైన 'వేట్టయన్'లో అమితాబ్‌బచ్చన్ వాయిస్‌లో మార్పుల కోసం ఏఐను ఉపయోగించారు. ఇప్పుడు పూర్తిగా డబ్బింగ్ కోసం మేం దీన్ని ప్రయోగిస్తున్నాం. ఇది విజయవంతమవుతుందని భావిస్తున్నాం. ఈ చిత్రం అన్ని ప్రధాన భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్, ఫ్రెంచ్, స్పానిష్‌లలో విడుదల కానుంది. చైనీస్, జపనీస్ విడుదల తేదీలను కూడా త్వరలోనే ప్రకటిస్తాం" అని నిర్మాత జ్ఞానవేల్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్ల కలెక్షన్స్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు నిర్మాత ఇటీవల చెప్పారు. పార్ట్ 2, పార్ట్ 3 కథలు సిద్ధంగా ఉన్నాయని.. పార్ట్ 1 విజయం ఆధారంగా వాటిని తెరకెక్కించేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు.






## కిరణ్ అబ్బవరం స్టన్నింగ్ లుక్.. విడుదలయ్యేది అప్పుడే

రాజావారు రాణివారు, ఎస్ఆర్ కళ్యాణమండపం సూపర్ ఫేం సంపాదించుకున్నాడు కిరణ్ అబ్బవరం ఇప్పటిదాకా తెలుగు మార్కెట్‌కే పరిమితమైన ఈ కుర్ర హీరో ఇక పాన్ ఇండియా మార్కెట్‌పై ఫోకస్ పెట్టాడు. కిరణ్ అబ్బవరం నటిస్తోన్న తాజా చిత్రం క 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా పాన్ ఇండియా కథాంశంతో వస్తోంది. ఈ మూవీ రిలీజ్ ఎప్పుడనేది క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 31న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. పదునైన పొడవాటి కత్తి చేత పట్టగా.. బ్యాక్ డ్రాప్‌లో త్రిశూలాలు కనిపిస్తున్న స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇప్పటికే మేకర్స్ లాంచ్ చేసిన క కాన్సెప్ట్ పోస్టర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణేశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ మూవీకి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నాడు. కిరణ్ అబ్బవరం నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆహాలో సత్తా సాటుతున్న 'బాలు గాని టాకీస్'


యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ అంటూ తమ సత్తాను చాటి.. సిల్వర్ స్క్రీన్ మీద విజయాలందుకున్న వారు ఎంతో మంది. ఇప్పుడు టాలెంట్‌ను ప్రదర్శించేందుకు రకరకాల మాధ్యమాలున్నాయి. ఇండస్ట్రీలోనూ ప్రస్తుతం కొత్త తరం దర్శక నిర్మాతలు, ఆర్టిస్టుల హవా నడుస్తోంది. కాన్సెప్ట్, కంటెంట్ అంటూ చిన్న చిత్రాలతో పెద్ద సక్సెస్‌లను అందుకుంటున్నారు. యువ దర్శకులంతా కూడా తమ తమ సత్తాను చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే విశ్వనాథ్ ప్రతాప్ 'బాలు గాని టాకీస్' అంటూ అందరినీ మెప్పించాడు. శివ, శరణ్య శర్మ, రఘు కుంచె, సుధాకర్ రెడ్డి, వంశీ నెక్కంటి వంటి వారితో విశ్వనాథ్ ప్రతాప్ తీసిన బాలు గాని టాకీస్ ఆహాలో అక్టోబర్ 4న విడుదలై అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీని శ్రీనిధి సాగర్ నిర్మించారు. రూపక్ ప్రణవ్ తేజ్, గుడిమిట్ల శివ ప్రసాద్ ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ చిత్రం ఆహాలో ట్రెండ్ అవుతోంది. ఓటీటీలోకి వచ్చే కొత్త కంటెంట్‌ను జనాలు ఎక్కువగా ఆదరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాలు గాని టాకీస్ ఆహాలో టాప్ 2లో ట్రెండ్ అవుతోంది. విలేజ్ రివేంజ్, ఎమోషనల్ డ్రామాగా ఎంతో నేచురల్‌గా తెరకెక్కించిన ఈ చిత్రానికి ఓటీటీ ఆడియెన్స్ కూడా ఫిదా అయ్యారు. తన మేకింగ్‌తో విశ్వనాథ్ ప్రతాప్ అందరినీ మెప్పించారు.






## నన్ను తొలగించి కాజల్‌ను తీసుకున్నారు

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడించారు. "ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్నిరోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్- కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. సినిమా అనేది ఓ వ్యాపారం.. ఇందులో కొత్తగా పరిశ్రమకు వచ్చిన అమ్మాయిలకు ఇలా జరగడం సహజమే. నాకు ఎన్నోసార్లు ఇలా జరిగింది. ఒక అవకాశం పోయినా.. దానికి మించింది మన కోసం ఎదురుచూస్తుంటుందని నేను భావిస్తా" అని రకుల్ చెప్పారు. గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడించారు. "సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను.



## ప్రభాస్ అనుష్క.. ఈ కాంబోకు తిరుగులేదుగా!

టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రభాస్‌అనుష్క జోడీకి క్యూట్ కపుల్ గా గుర్తింపు ఉంది. ఈ కాంబినేషన్ లో బిల్లా, మిర్చి, బాహుబలి1, బాహుబలి2 సినిమాలు తెరకెక్కాయి. ఈ నాలుగు సినిమాలు ఒక సినిమాను మించి మరొకటి సక్సెస్ ను సొంతం చేసుకోగా నిర్మాతలకు సైతం ఈ సినిమాలు మంచి లాభాలను అందించాయని కచ్చితంగా చెప్పవచ్చు. ఈల్ లైఫ్ లో క్యూట్ కపుల్ గా ప్రభాస్ అనుష్కలకు గుర్తింపు ఉంది. ప్రభాస్ అనుష్కపెళ్లి గురించి ఎన్నో వార్తలు జోరుగా ప్రచారంలోకి రాగా ఆ వార్తలు నిజమయ్యే అవకాశాలు అయితే దాదాపుగా లేనట్టేనని చెప్పవచ్చు. ప్రభాస్‌అనుష్క కాంబోను సిల్వర్ స్క్రీన్ పై చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నా ఈ కాంబో సాధ్యం కావడం లేదు. అనుష్క ప్రస్తుతం సెలెక్టివ్ రోల్స్ లో మాత్రమే నటిస్తుండటంపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభాస్ మాత్రం పాన్ వరల్డ్ స్థాయిలో సత్తా చాటేలా సినిమా ఎంపిక చేసుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు. ప్రభాస్ సినిమాలు క్రియేట్ చేస్తున్న సంచలనాలు ఫ్యాన్స్ కు సైతం ఊహించని స్థాయిలో ఆనందాన్ని అయితే కలిగిస్తున్నాయి. ప్రభాస్, అనుష్క రెమ్యునరేషన్ పరంగా ప్రస్తుతం ఒకింత టాప్ రేంజ్ లో ఉన్నారనే సంగతి తెలిసిందే. ప్రభాస్ ఇమేజ్ తర్వాత ప్రాజెక్ట్ లతో ఎన్నో రెట్లు పెరగడం పక్కా అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇండస్ట్రీలో మరే స్టార్ హీరోకు సాధ్యం కాని విధంగా ప్రభాస్ ప్లానింగ్ ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,